సంపుటం 12 సంచిక 18

స్థాపితం 1925 రిజిష్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

19 — 1 — 1959 హైదరాబాద్ సోమవారం

సంపాదకుడు: ఎన్. సరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 వయా పైసలు

నీటిపైతేలే మంచుదిబ్బకు బీటలు

మాస్కో, జనవరి 18: ఉత్తర ధ్రువ మండలంలో నీటిపైతేలే మంచు దిబ్బకు 3 నుండి 5 మీటర్ల వెడల్పున బీట ఏర్పడింది; ఈ మంచు దిబ్బమీద "నార్త్ పోల్ 7" అనే సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిశోధనా కేంద్రమున్నది. ఈ కేంద్రం యిప్పుడు ఉత్తర ధ్రువానికి 250 మైళ్ళ దూరానఉంది ఇక్కడి మంచుదిబ్బ పగులిచ్చి శాస్త్రజ్ఞుల ఇళ్ళు తక్కిన కేంపునుండి వేరైపోయాయి. 1957 ఏప్రిల్ లో ఆర్కిటిక్ సముద్రంలో 6 చదరపు కిలోమీటర్లు వైశాల్యంగల పెద్ద మంచుదిబ్బమీద యీ విజ్ఞాన కేంద్రం నెలకొల్పబడింది.

మధురలో టిటో: స్వస్తిక చిహ్నం

మధుర, జన 18: మధుర మీనాక్షి దేవాలయ శిల్పాలను చూస్తున్న మార్షల్ టిటోకు అక్కడ చెక్కబడిన స్వస్తిక చిహ్నం అలనాటి నాజీహిట్లర్ చిహ్నాన్ని జ్ఞాపకంతెచ్చి అదీ ఇదీ ఒకటేనా అని ప్రశ్నించాడు. జిల్లా కలక్టర్ కాలప్రభావాన్యాయం ఈచిహ్నానికి హిట్లర్ చిహ్నం తలక్రిందులని చెప్పగా టిటో బహుశా హిట్లర్ అర్థం చేసుకోలేక సరిగా అనుకరించలేదు శాలోలు అని చమత్కరించాడు. టిటో దంపతులు, కేంద్రమంత్రిణి లక్ష్మీమీనన్ వివరిస్తుండగా వెయ్యిస్తంభాల మండపం, సంగీతస్తంభం, కల్యాణ మండపం, ఆభరణాలు, వాహనాలు, స్వర్ణకమల సురస్సుమున్నగునవి తిలకించి శ్రీరంగం వెళ్ళారు.

ప్రాజెక్టుల్ని చూసుకొని రైతాంగం కృషిలోపం చేయకూడదు

పాత పేస్కేళ్ల వరణానికి గడువు

ఏప్రిల్ 15వరకూ నిర్ణయిస్తూ ప్రభుత్వఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 18

కొత్త పేస్కేళ్లు 1958 నవంబరునుండి అమలు జరుగుతాయనీ మూడు నెలల్లోగా అంటే ఏప్రిల్ 15 వ తేదీలోపుగా ఉద్యోగులు ఇప్పటి స్కేళ్ళనో లేదా కొత్త స్కేళ్లనో ఆమోదిస్తూ వ్రాతపూర్వకంగా తెలుపాలనీ లేకుంటే కొత్త స్కేళ్ళ నామోదించినట్లే పరిగణింపబడుతుందనీ వివరిస్తూ ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది.

కొత్త పేస్కేళ్ళ ప్రకారం ప్రతిపాదింపబడి కరువుభత్యం రేట్లు ఇలా ఉన్నాయి:

రు 49 వరకు రు 30, రు 44-59 కి రు 34, రు. 60-149 కి 35, రు 150-179 కి 40, రు 180-209 కి 43, రు. 210-239 కి 48, రు 240-269 కి 53, రు 270-299 కి 58, రు 300-349 కి 60, రు 350-399కి 65, రు 400-499కి 70, రు 500-1000కి 75. చివరి గ్రేడువారికి రు. 100 బదులు రు. 75 కరువుభత్యం సీలింగ్ విధించబడింది. ఈ కరువుభత్యాల రేట్లు ఎయిడెడ్ స్కూళ్ళు, జిల్లాబోర్డుల స్కూళ్ళ టీచర్లకు కూడా అనువర్తిస్తాయి.

ఇప్పటి పేస్కేళ్లలోనే ఉండగోరే వారికి వెయిటేజి లభించదని కూడా ప్రభుత్వ ఉత్తర్వులోఉంది. ఐదేళ్ళకొక ఇంక్రిమెంటు వదేళ్లపైబడి సర్వీసుకు రెండింక్రిమెంట్లు వెయిటేజి నిర్ణయింపబడిఉంది. కొత్తగ్రేడులో స్థిరపరుపబడే ముందు ప్రస్తుత గ్రేడులో ఐదేళ్ల సర్వీసు దాటి ఇంక్రిమెంటు రేటు రు 15 గాని అంతకెక్కువగాని ఉన్న ఉద్యోగులకు ఒక్క ఇంక్రిమెంటు మాత్రమే వెయిటేజిగా ఇవ్వబడుతుంది.

ప్రస్తుత వేతనపు కనిష్ఠ గరిష్ఠ పరిమితులు కొత్త గ్రేడు పరిమితులు ఒకటేఅయి ఇంక్రిమెంట్లరేటుమాత్రం మారిఉంటే కొత్తగ్రేడు రివైజ్డు గ్రేడుగా వేతన నిర్ణయానికి పరిగణింప బడుతుంది.

1957 ఏప్రిల్ నుండి మంజూరైన రు 6, నగరభత్యం రు 6, 1958 జులై నుండి టీచర్లకు ఇవ్వబడిన రు. 5, ఇంటిఅద్దె అలవెన్సు మున్నగునవన్నీ కలుపుకొని ఏర్పడే కరువుభత్యం పైన పేర్కొనిన కరువుభత్యంకన్న ఎక్కువగా ఉంటే ఆతేడానుప్రస్తుతపు బేసిక్ వేతనానికి కలిపి ఇప్పటి వేతనానికి తరువాత ఉండే స్థాయిలో రివైజ్డు స్కేలు ప్రకారం వేతనం స్థిరపరుస్తాడు; అలాకాక తక్కువ ఉంటే కొత్తస్కేలులో కనిష్ఠ పరిమితివద్ద వేతనం స్థిరపరుస్తారు, పైపిస్టు అలవెన్సు రు. 10 తెచ్చుకొనేవారికి ఆ అలవెన్సుకూడా ప్రస్తుత వేతనానికి కలిపి పైన పేర్కొన్న రీతిని కొత్త స్కేలు నిర్ణయిస్తారు.

వాతావరణ పరిశోధనలు

ఉపయోగపడే అంతరిక్ష కెమెరాలు

న్యూయార్క్, జనవరి 18

తుపానులను, మేఘాలు క్రమ్ముకొనటాన్ని ఫొటోతీసేందుకు వీలుగా ఎక్కువ ఎత్తుగా అంతరిక్షంలోనికి క్షివణులను పంపి, తద్వారా వాతావరణ వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చునని నౌకాదళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అంతరిక్షంలోనికి 86 మైళ్ళవరకూ చొచ్చుకు పోయిన క్షిపణితో జతపర్చిన కెమెరా తీసిన సుస్పష్టమైన ఫొటోలను వారు ఒక పత్రికా సమావేశంలో ప్రదర్శించారు. వాతావరణంలోని వివిధ శక్తులు అంత ఎత్తున భౌతికంగా ఎల్కదులుతున్నవో మానవుడు చూడటానికి ఇదేతొలి సారి. ఇంతవరకూ గాలి గుమ్మటాలకు కెమెరాలను అమర్చి అంతరిక్షంలోనికి పంపుతూండేవారు- కాని అవి 20 మైళ్ళ ఎత్తువరకే వెళ్ళి వచ్చేవి. ప్రస్తుతం ఉన్న అవకాశాలకంటే ఇంకా ఉద్దిష్టంగా వాతావరణ వివరాలు నిలియజేసే ఒక వాతావరణ పరిశీలక తపగహాన్ని పంపించేటందుకు ఈ ప్రయోగాల ఫలితంగా లభించిన సమాచారం చాల ప్రయోజనకారిగా ఉంటుందని ఆ శాస్త్రవేత్తలు తెలియచేశారు.

...—

కాన్సర్ చికిత్సలో కొత్త ప్రయోగం

కొలంబస్, జనవరి 18

ఓహైయో పెనిటెన్షియరీ (జైలు)లోని 50 మంది, ఒక కాన్సర్ [పుట్టకురుపు] నిరోధక ప్రయోగంలో "గినీ పిగ్స్"కు బదులు తాము ఉపయోగపడటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. శరీరానికి రక్షణ నిచ్చేధాతువులను ఉద్రిక్త పరిచేటందుకు "మరణించిన" కాన్సర్ గ్రంథులను ఇంజక్షను ద్వారా వారి శరీరాలలోనికి ఎక్కిస్తారు. మూడు నెలల అనంతరం సజీవంగా ఉన్న మొరటు కాన్సర్ గ్రంథులను ఇంజెక్షనుద్వారా ఎక్కించి మొదట ఇచ్చిన ఇంజెక్షను ఈ కొత్త గ్రంథులు నిర్వీర్యమయేటట్టు చేయగలిగిందో లేదో పరీక్షిస్తారు.

అనుభవాలకు ఆలోచనలు జోడిస్తున్న నేటి కవితారీతులు

"నవ్యసాహితి"ని ఆవిష్కరిస్తూ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రస్తావన

సికింద్రాబాద్, జన 18

"కవిత్వం ఏదో ఒక కాలంలోనిదనీ ఒక తరం వారిదనీ పరిమిత పరిచేవిలులేదు. మారోజుల్లో అనుభవాల్ని పురస్కరించుకొని కవిత్వంవెలువడేది; ఈనాడు అనుభవాలకు ఆలోచనలు కూడా జోడిస్తున్నట్లు కనిపిస్తున్నది" అని శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి యీ ఉదయం "నవ్యసాహితి" కవితానంకలనాన్ని ఆవిష్కరిస్తూ అన్నారు.

నవ్యసాహితీ సమితి ఆధ్వర్యాన ఎనిమిదవ ప్రచురణగా అభలాంధ్రానికి చెందిన 42 గురు రచయితల రచనలతో వెల్వడిన యీ కవితా సంకలనం ఆవిష్కరణోత్సవ సభకు సమితి అధ్యక్షులు శ్రీ కురుగంటి సీతారామయ్య అధ్యక్షత వహించారు. సమితి ఇంతవరకూ కావించిన కృషినీ మున్ముందు నిర్వహించదలుస్తున్న రచయితల ప్రచురణాలయాన్ని గురించి ప్రధాన కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తెలియజేశారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి తన వ్యాసంగంలో యీ కవితా సంకలనం తన మనస్సును కరగించిందన్నారు. గతాన్ని జ్ఞప్తి చేసుకోడానికి భయముతో, శూన్యంగాఉన్న భవిష్యత్తును తలుచుకోడానికి బెదురుతో మొరటు వారి అశ్లపదృశ్యమైన నాగుండెల్ని కూడా యీ కవితా సంకలనము సంచలింపజేయడమే యీ గ్రంథ విశేషమని ఆయన పేర్కొన్నారు. తరువాత శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తూ పోలీసు చర్య తర్వాత హైదరాబాద్‌లో ఉప్పొంగిన సారస్వత చైతన్యాన్ని ప్రస్తావించారు. సాధన సమితి, ఆంధ్ర సారస్వత పరిషత్తు, రాజశ్రీ సాహిత్య కళాపీఠం, తెలంగాణ (ప్రస్తుత ఆంధ్ర)రచయితల సంఘం కావించిన కృషితో చేయి కలిపి నవ్య సాహితీసమితి చేసిన సేవనాయన అభినందించారు. ఈ కవితా సంకలనంలో అభలాంధ్రకు చెందిన కవులకు ప్రాతినిధ్యం ఏర్పడినందుకు శ్రీ రామానుజరావు హర్షించారు.

శ్రీ మేరుగంటి సీతారామయ్య ప్రసంగిస్తూ సమితి తరపున యీకవితా సంకలనం ఏపరిమిత సంకుచిత దృష్టితోనూ వెల్వరింపబడలేదనీ అధునాతన సర్వవిధ కవితారీతులకూ వాదాలకూ యీ సంకలనంలో ప్రాతినిధ్యం ఇస్తూ ఒక చారిత్రక దృష్టితో దీన్ని వెల్వరించామనీ చెప్పారు.

తరువాత సభలో హాజరై ఉన్న సంకలనంలోని రచయితలకు గ్రంథప్రదానం, వారికవితాగానం జరిగాయి.

(మా. వి)

రాష్ట్రపతి ఉద్బోధ

"వ్యక్తిగతంగా ప్రతివారూ అధికోత్పత్తికి పూనుకుంటే త్వరలోనే పరిస్థితులు బాగుపడుతాయి"

ఇటా (యు. పి), జనవరి 18

"దేశంలో నలుమూలా బ్రహ్మాండమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించబడుతున్నాయికదా అని రైతాంగం సంతృప్తిపడి జేఫర్వాగా ఉండరాదు. వ్యక్తిగతమైన కృషిసాగిస్తూ వీలైనంత అధికోత్పత్తికి పూనుకోవాలి. ఎవరి సాయంకోసం ఎదురుచూడక తన కృషి తాను ప్రతిరైతూసాగిస్తే దుర్భిక్షమే ఉండదు; పరిస్థితులు త్వరలోనే మారగలవు" అని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఇక్కడొక బహిరంగసభలో ఉద్బోధించారు.

పెద్ద పెద్ద డాములు: ప్రాజెక్టులు నిర్మిస్తే అవి భవిష్యత్తుకు పనికి వస్తాయి. అంతేకాని, అవి మన కృషికి తోడ్పడి మనకు బదులుగా నిలుస్తాయి కదా అని స్వయం కృషి మానరాదని ఆయన హెచ్చరిస్తూ పారిశ్రామికాభివృద్ధి ఎంత అవసరమైనప్పటికీ ముఖ్యంగా వ్యావసాయిక దేశం కనుక, అధికోత్పత్తికి మన దేశంలో ప్రాముఖ్యమివ్వవలసిందేనన్నారు.

జిల్లా కేంద్రమైన ఇటాను బ్రహ్మన్‌తో కలుపుతూ నేడొక రైలు మార్గానికి ప్రారంభోత్సవం జరిపి, రాష్ట్రపతి డా॥ ప్రసాద్ బ్రహ్మన్‌లో అదే రైలులో ఎక్కి ఇక్కడికి వచ్చారు. ఢిల్లీనుండి నేడాయనతో రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరామ్, ఉపమంత్రి పానవాలా ఖాన్, రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. సి. ముఖర్జీ కూడా వచ్చారు. రెండు పిడుగులు గల పచ్చ జెండాలను ఊపడంద్వారా బ్రహ్మన్-ఇటా మార్గంలో మొదటి రైలుకు రాష్ట్రపతి సిగ్నల్ ఇచ్చారు.

తర్వాత ఇటాలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రపతి దేశ వ్యావసాయికాభివృద్ధి, అవశ్యకతను ఉద్బోధించారు.

...—

యువరాజా కరన్‌సింగ్ రష్యా పర్యటన

జమ్మూ, జన 18

జమ్మూ-కాశ్మీర్ సర్దారేరియాసత్ యువరాజా కర్ణ్‌సింగ్ ఈ సంవత్సరం ఏప్రిల్ ఆఖరులో సోవియట్ ప్రభుత్వ అతిథిగా రెండు నెలలపాటు రష్యాలో పర్యటన చేయగలరు. యువరాజువెంట వారిసతీమణి యశోరాజ్యలక్ష్మి వెళ్ళగలరు.

...—

కొల్హాపూర్, జన18

సంయుక్త మహారాష్ట్ర సమితి చర్యాకమిటీసరిహద్దు సత్యాగ్రహాన్ని ఉధృతం చేయ నిర్ణయించినది ఈ కమిటీ మైసూర్‌లోని బెల్గాం నిపాని కార్వార్ ప్రాంతాలు బొంబాయి రాష్ట్రంలో చేర్చబడాలని ఆందోళన సాగిస్తున్న విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు.

చచ్చిబ్రతికిన హిందీ ప్రొఫెసర్

బికనీర్ ప్రాంతపు ఒక సంఘటన

బికనీర్, జన 18

ఒక స్థానిక పండితుని మరణవార్తే సంతాపం తెలుపుటకు ఏర్పాటు చేయబడిన బహిరంగసభ ఆ పండితుడు సజీవంగా ఉన్నాడని తెలియడంతో ఆనంద సభగా మారినది.

ఇక్కడి కళాశాల హిందీ ఆచార్యుడు చంద్రదేవ్ కవిసమ్మేళనంలో పాల్గొనడానికి అల్వార్ వెళ్ళారు. అతని మరణవార్త అతని బంధువుల నుండి అందినది. దీనిపై కళాశాల విచార సూచకంగా మూయబడినది. కళాశాల విద్యార్థులు సంతాప సభను జరిపారు. అతని కుటుంబానికి సహాయపడుటకు నిధి సేకరణను గూడా ఏర్పరచారు. సంతాపసభా రంగ సభ జరుపుటకుఏర్పాట్లు చేయబడినవి.

కాని వాస్తవంగా జరిగిన కథఇది:- 55 సంవత్సరాల వయస్సు గల ఈ ప్రొఫెసర్ అల్వార్ వెళ్ళి తిరిగి వస్తుండగా మధ్యలో గుండెపోటు బయలుదేరినది. రేవారివద్ద ఈతని శ్వాసక్రమంగూడా ఆగిపోయినది. ఒక డాక్టరును పిలిపించారు- అతను పరీక్షించి రోగి మరణించాడని ప్రకటించాడు. శ్మశాన స్థలానికి శవం కొనిపోబడి కాష్ఠంపై ఉంచబడినతర్వాత శవం కదలినట్టు. వది- తిరిగి ఊపిరి పీల్చడం ప్రారంభమైనది- బహిరంగసభ ప్రారంభమవుతుండగా ఈతను తిరిగి జీవించినట్లు టెలిగ్రామ్ అందినది-

అంగారక గ్రహంలో తుఫానులు

సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశీలన

మాస్కో, జన 18

అంగారక గ్రహం ఈ మధ్య భూమికి సమీపంగా వచ్చినప్పుడు జరిపిన పరిశోధనలవల్ల చాలా కొత్త విషయాలు తెలిశాయి" అని లెనిన్‌గ్రాడు విశ్వవిద్యాలయ ఖగోళ పరిశోధనాలయం డైరెక్టరు ప్రొఫెసర్ వి-షరనోవ్ యిటీవల పత్రికా విలేఖరులతో అన్నారు-ఆయనింకా యిలా తెలియచేశారు:

"ఆకాశంలో ఉత్తర నక్షత్ర సముదాయాల గుండా అంగారక గ్రహం ప్రయాణించింది- లెనిన్‌గ్రాడ్ నుండీ తదితర పరిశోధనాలయాల నుండీ పరిశీలనలు జరపడానికి అది అనువైన సమయం-

"సాధారణంగా సముద్రాలనబడే సల్లటిప్రాంతాలు అంగారక గ్రహంపై కాగా కనిపిస్తాయి, ఎందుకంటే అవి, ఎర్రటి "ఎడారి" ప్రదేశం మధ్య స్పష్టంగా కనిపిస్తాయి- అయితే యీసారి అవి కనబడలేదు- ఈవైచిత్యం, నవంబరు మధ్యలో అంగారక గ్రహంపైతుఫానులు చెలరేగుతున్నాయని సూచిస్తుంది-ఈగ్రహం వాతావరణంపై పనుపుపచ్చని మబ్బు తెరవంటిది దట్టంగా పుండడంవల్ల అందులోంచి గ్రహతలం కనబడలేదు-తుఫానులవల్ల, గాలులవల్ల అంగారక గ్రహతలంనుండి ధూళి, ఇసక రేగి వాతావరణంలో వ్యాపించడమే దీనికి కారణం. 1956 సెప్టెంబరులో అంగారక గ్రహంపై ప్రారంభమైన తుఫానులూ గాలుల ఋతుపు యింకా సాగుతూందని చెప్పవచ్చును-

"1956లో యీ గ్రహం భూమికి సమీపంగా వచ్చినప్పుడుతప్ప, గతములో మరెప్పుడూ యిటువంటి వైచిత్యం కనబడకపోవడానికి కారణమేమిటి? భూమి వాతావరణంలో వలెనే అంగారక గ్రహ వాతావరణములోకూడా, సూర్యునిలో మచ్చలు ఎక్కువగా ఏర్పడడంవల్లనూ, సూర్యగోళంలో వచ్చిన కొన్ని పరిణామాలవల్ల నూ మార్పులు వచ్చాయని భావించవచ్చును- అయితే యింత వరకూ యీసమస్యకు నిశ్చితమైన సమాధానం లేదు, ఖగోళ శాస్త్రజ్ఞులు యీవిషయాన్ని సమగ్రంగా పరిశోధించవలసి వుంది."

బహుమానార్హమైన తెల్గు గ్రంథం రాలేదు

1958కి కేంద్రసాహిత్య అకాడమీ కావించిన బహుమతుల నిర్ణయం వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 18

1955 నుండి 1957 లోగా కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతిని అందుకోగలస్థాయి ఉన్న గ్రంథమేదీ తెలుగులో ప్రచురింపబడలేదని తేల్చబడింది. అలాగే సంస్కృతం, ఇంగ్లీషు, సింధీ, పంజాబీ, అస్సామీ భాషల్లోకూడా అకాడమీ బహుమతికి అర్హములైన గ్రంథాలు రాలేదు.

1958లో కేంద్రసాహిత్యఅకాడమీ బహుమతులు శ్రీమాన్ సి. రాజగోపాలాచారి [తమిళ వచనంలో రామాయణం వ్రాసినందుకు], మలయాళ దిన పత్రిక మాతృభూమి సంపాదకుడు సిలోన్ లోని మాజీ రాయబారి అగు శ్రీ కే. పి. కేశవ మీనన్ [ఆత్మకథ వ్రాసినందుకు], శ్రీ రాహుల్ సాంకృత్యాయన్ [మధ్యాశియా ఇతిహాసం వ్రాసినందుకు] పొందారు.

ఈ సాయింత్రం కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ అధ్యక్షతనఅకాడమీసమావేశమై1958కి నబహుమతులను నిర్ణయించింది. ప్రతి రచయితకు రు. 5 వేలు అకాడమీ అందజేస్తుంది. ఫిబ్రవరి 21న ఏర్పాటయ్యే ప్రత్యేక ఉత్సవంలో బహుమతిప్రదానం జరుగుతుంది.

ఈసారి సాహిత్య అకాడమీ బహుమతి పొందిన ఇతర రచయితలు వీరు:

రాజశేఖర బోస్ (బెంగాలీ కథానికలకు), పండిత శుక్లాజీ (గుజరాతీ తాత్విక వ్యాసాలకు), డి. ఆర్. బెంద్రే [కన్నడ కవితకు], అక్తర్ మొహియుద్దీన్ [కాశ్మీరీ కథానికలకు], చింతామణిరావు కొల్హాట్కర్ [మరాఠీ ఆత్మకథకు]: కాంచుచరణ మహాంతీ [ఒరియా నవలకు], జిగార్ మొరాదాబాదీ [ఉర్దూ కవితకు].

జాతీయ చైతన్యం ఉద్బుద్ధపరిచేందుకు పరస్పర సంబంధ సాన్నిహిత్యములు పెంచేందుకు రచయితల అట్టులను భారతదేశంలో పర్యటింపజేయాలని సాహిత్య అకాడమీ నేడు నిర్ణయించింది. బెంగాలీ నిఘంటుకారుడు హరిచరణ బంధోపాధ్యాయ మృతికి సంతాపం వెల్లడించబడింది.

మదురైలో మార్షల్ టిటో

మదురై, జనవరి 18

మార్షల్ టిటో ఆతని బృందం మద్రాసునుండి ఇక్కడికి ఈ పట్టణంలోని మీనాక్షి తదితర దేవాలయాల సందర్శించడానికి వచ్చారు కేంద్ర విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి లక్ష్మీమీనన్ మద్రాస్ హోంమంత్రి భక్తవత్సలం వీరివెంట ఇక్కడికి వచ్చారు.

.....

తమిళనాడు లేని దేశపటం

తగులబెట్టే తమిళుల ఉద్యమం

తిరునల్ వెల్లి, జన 18

తమిళనాడులేని భారతదేశపటాన్ని తగులబెట్టుటకు స్వతంత్ర తమిళనాడు మహాసభ గత గురువారం ఇక్కడ నిర్ణయించినది- ఈ సభకు "మేము తమిళులం" అను ఉద్యమ నాయకుడు ఎస్-డి- ఆదిత్యన్ అధ్యక్షత వహించారు-ద్రావిడ కజగమ్ నాయకుడు ఇ-వి-రామస్వామి నాయకర్ ప్రారంభోత్సవం చేశారు-

...—

యునైటెడు స్టేట్సు అట్లాస్ రాకెట్

ఈ నెల 2 న పతనం కాగలదట

వాషింగ్టన్, జనవరి 18

గతనెల 18వ తేదీన అంతరిక్షంలోకి వదలబడిన యునైటెడ్ స్టేట్సు అట్లాస్ రాకెటు బుధవారం జనవరి 21వ తేదీన భూ పతనం కాగలదని ఇక్కడి నౌకా పరిశోధనా ప్రయోగశాలవారు తెలుపుచున్నారు.

ప్రధాన పరిశ్రమగా రోడ్డురవాణా వ్యవస్థ

దేశ ఆర్థికాభివృద్ధికి తీవ్రగతిని అభివృద్ధిపరచడం అవశ్యకమని శ్రీరాజబహద్దర్

ఇందోర్, జన 18

ప్రయివేటు వ్యక్తుల నుండి క్రమముగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్న ప్రయాణికుల రోడ్డు రవాణా ప్రధాన పరిశ్రమలలో ఒకటని దేశ ఆర్థిక పరిస్థితుల అభివృద్ధికి ఈ పరిశ్రమ చేస్తున్న దోహదం గమనార్హమైనదని పెక్కు ఇతర ప్రధాన పరిశ్రమలకు ఇది ఏమాత్రం తీసిపోదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి రాజబహద్దుర్ ఇక్కడ పేర్కొన్నారు.

ఏడవ అఖిలభారత రోడ్ ట్రాన్సుపోర్టు వ్యవస్థల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రాజబహద్దుర్ రైల్వేలకన్నా ఈ పరిశ్రమ అధిక సంఖ్యాకులకు ఉద్యోగాన్ని కల్పిస్తున్నదన్నారు.

ప్రయాణీకుల మోటార్ రవాణా వల్ల పెక్కు ఇతర అనుబంధ పరిశ్రమలకుగూడా ప్రయోజనం కల్గుచున్నది.

దేశంలోని రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థలు ప్రజావసరాల పూర్తి చేసి తమపై ఉంచబడిన బాధ్యతల నిమర్థవంతంగా నిర్వర్తించాలి. ఈ పరిశ్రమ త్వరితగతిన అభివృద్ధి చెంది ప్రజాసేవలో ఉత్తమస్థాయిని పరిపోషిస్తుండటం అభినందనీయమైనా ఇంకా ఇది సాధించాల్సిన ప్రగతి చాలా కలదు. అన్ని ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాల కల్పించి రవాణా వ్యవస్థను అభివృద్ధిపరచిననే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సుసాధ్యము.

ఆంధ్రలో బియ్యం సేకరణ

కేంద్ర ఆహార కార్యదర్శితో చర్చలు

కొత్తఢిల్లీ, జనవరి 18

కేంద్ర ఆహారమంత్రాంగ కార్యదర్శి బి-బి- ఘోష్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సివిల్ సప్లయిస్ కమిషనర్ ఇతర అధికారులు ఆంధ్ర మిగులుజిల్లాలలో బియ్యం సేకరణ ఏర్పాట్లగూర్చి సవివరంగా చర్చల జరిపారు. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం నేరుగా బియ్యాన్ని సేకరిస్తూ ఉంటెను. ఇకనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కేంద్ర పజాన బియ్యాన్ని సేకరించగలదు-

...—

అణుశక్తితో దీపం

మాస్కో, జన 18

సోవియటు శాస్త్రజ్ఞులు, అణుశక్తితో పదేళ్ళపాటు వెలిగే దీపాన్నొక దానిని తయారు చేశారు.

దీనిలో, గాజుతోగాని ప్లాస్టిక్‌తోగాని చేసిన బల్బు వుంటుంది. స్వయం ప్రకాశకమయిన పదార్థం పూత దీనిలోపల్లివుంటుంది. ఈబల్బును క్రిప్టన్-85 అనే గేస్‌తో నింపేదు. ఈ గేస్ లోగల రేడియో ధార్మికశక్తి యీ పదార్థం మెరిసేలా చేస్తుంది.

అవినీతి నిర్మూలన కైప్రత్యేక బోర్డు

మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు

భోపాల్, జన 18

ప్రస్తుతంగల రాష్ట్ర ఫిరాయదుల బోర్డు మరియు పోలీస్ శాఖలోని అవినీతి నిర్మూలన విభాగంస్థానే మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో లంచగొండితనాన్ని నిర్మూలించుటకు ఒకబోర్డును ఏర్పాటుచేసినది-

ఈ బోర్డు స్థాపనకు మంత్రిమండలి సమావేశంలో నిన్న నిర్ణయం తీసుకొనబడినది. దీనిలోసభ్యులుగా ముఖ్యమంత్రి డా॥ కె-ఎన్- కట్జూ, డిప్యూటీ హోంమంత్రి నరసింగరావుదీక్షిత్, ప్రధాన కార్యదర్శి హెచ్-ఎస్-కామత్, భోపాల్ కమిషనర్ ఎమ్-జి- కర్నికర్. ప్రభుత్వం నామినేట్ చేసే ఇద్దరు అనధికారులు ఉండగలరు. డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు తక్కువస్థాయికి చెందని అధికారి ఒకరు బోర్డు కార్యదర్శిగా ఉంటారు. డిపార్టుమెంటల్ విచారణకొరకు జిల్లా మరియు సెషన్స్ జడ్జి స్థాయికిచెందిన అధికారి ఒకరు కమిషనర్ గా ఉంటారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు

పృథ్వీరాజ్ కపూర్ చే

"పఠాన్" 20-1-59 మంగళవారం రాత్రి 9-0 గం॥

"కిసాన్" 21-1-59 బుధవారం రాత్రి 9-0 గం॥

ప్రవేశ రుసుము (ప్రతిరోజు) రు. 10/. 5/. 3/, & 1.

టికెట్లు లభించు ప్రదేశములు:

ఎగ్జిబిషన్ థియేటర్ (ఫోన్: 5625)

నాట్యసంఘం, సికింద్రాబాద్: (ఫోన్: 6284)

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

నేడే స్త్రీల రోజు

ప్రదర్శనమునకు స్త్రీలు మాత్రమే ప్రవేశము

LET FASHIONS CARE FOR YOUR CLOTHES

అన్నిరకముల ఎలక్ట్రిక్ మోటార్లు

వివిధములైన హార్స్ పవర్లలో



చందూలాల్ టి. పారిఖ్

ప్రయివేట్ లిమిటెడ్.

సికింద్రాబాద్ – నిజామాబాద్ – వరంగల్.

మా అభిమానులు, పోషకుల కోరికపై

తగ్గింపు అమ్మకమును 25-1-59 వరకు పొడిగించనైనది.

తగ్గింపు నూటికి $6^1/_4$ మొదలు $37^1/_2$ వరకు

పట్టుచీరెలు, చేనేత నూలు చీరెలు

ప్రింటు నిల్కు ప్రింటు కాటన్ చీరెలు

ప్రింటుబాస్, వూలన్ సూటింగులు

వగైరాపైన తగ్గింపు ఇవ్వబడును.

ఈ సదవకాశమును త్వరపడి వినియోగించుకోండి.

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6848.

Laxmi & Co.

బృహత్కథ :

పుంస్కారము

మూలం : శ్రీ జయశంకర ప్రసాదు

అనుకరణ: శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ

(గతసంచిక తరువాయి)

అర్ధరాత్రి సమయము. కోశల నరేశ్వరు డర్ధనిద్రావస్థలో స్వర్ణ పర్యంకమున పరుండి యున్నాడు. (సుందముపై) ఆతని బంగరు శయ్యకిరుప్రక్కలను విలాసినులు వింజామరలు (నుచేబూని) వీయుచుండిరి. ఇంతలో ప్రతీహారిలోనికి వచ్చెను

"మహారాజులకు జయము! ఎవరో ఒక స్త్రీ- తమకేదో విన్నపమొనర్చుకొనుటకై వచ్చి యున్నది. సెలవైనచో...".

"ఏమి! స్త్రీయా? విన్నపమొనర్పవచ్చినదా? తక్షణమామెను లోనికి పంపుము".

ప్రతీహారి మధూలికను లోనికి కొని వచ్చెను. ఆమెయొనర్చిన ప్రణామమును మహారాజు స్వీకరించుచు "నిన్నిదివరకెప్పుడో చూచినట్లున్నదే" యనెను.

"ఔను మహారాజా! మూడు సంవత్సరముల క్రిందట ప్రభువులు నా పాలముననే ఇంద్రపూజ నొనర్చినారు...".

ఓహ్! నీవా! అవాడు నీభూమికై ప్రభుత్వమిచ్చిన ధనమును తీసికొనలేదుకదూ? పాపమిన్నాళ్ళట్లు జీవించితివా! నేడు మావిరాళము స్వంతమవచ్చితివా? మంచిది. తక్షణమే నీపారితోషికము నీకు లభింపగలదు".

"నేను పారితోషిక మర్థించుటకై కాదు మహారాజా! తమ దర్శనము నపేక్షించినది-"

"అయ్యో! పిచ్చిపిల్లా! మరే మభ్యర్థించుట కిచటకు వచ్చితివి?"

"ప్రభూ; తామనుగ్రహించుచో మనవిచేయగలను. (వినుడు) మన కోటకు దక్షిణదిశయందున్న భూభాగమును నా పాలమునకు పర్యాయముగా నాకిప్పింపుడు. నేను కృషికబాలికను. పుడమి కరుణించుచో కష్టించి బంగారు పంటల పండింపగలను. కృషియే మావృత్తి. అందుననే మేమానందము సుఖమనుభవింపగలము. (సుఖింతును)- నాకొకవ్యక్తి సహాయం లభించినది. ఆతడు తన బృందంతో నాభూమిని సమతలమొనర్చును. పిమ్మట ప్రభువుల చిత్తము. (తరువాత...తమచిత్తము)".

"కృషికబాలా! ఆ భూమి మిట్టవల్లముల మయము! వ్యవసాయమున కసర్వథా. వినను అది దుర్గమునకు సమీపమున నుండుటచే సైనిక తంత్రరీత్యా ప్రధానమైనది."

"ఐనచో-నన్ను నిరాశతో మరలింపమని ప్రభువుల సెలవా?"

"ఓసింహమిత్రుని పుత్రికా! నీ(విన్న తమున్నదే) అదిచాల అసాధ్యమయినది నేనేమి చేయగలను?" "(తమకేమి యానతిచ్చినను నదే) ప్రభువిన సెలవా" "ఆగు... ఏది ఏమైనను రాజ్యమునకై ప్రాణములొడ్డిన సింహమిత్రునిపుత్రికను- తనభూమిని రాజ్యమున కధీనము చేసి భూరిపారితోషికమును (కూడ) నిరాకరించి నమస్తి ప్రయోజనమునకై వ్యష్టి ప్రయోజనములను తృణీకరించిన సింహమిత్రుని పుత్రికను- కోరికతీర్చి పంతనవరచుటయే మాయభిమతము. ఇప్పుడే ఆజ్ఞావత్రమొనగ యమాత్యునాదేశింతును. నీవు నీకు లభించిన శ్రమజీవులతో నా భూమి యందు ప్రవేశింపవచ్చును".

"మహారాజులకు జయము!" అనుచు మధూలిక ప్రసన్నవదనయై రాజకుందిరమునుండి వెలుపలికి వచ్చెను. మధూలికకు మహారాజును గ్రహించిన భూభాగము దుర్గమునకు దక్షిణదిశగా నుండు భయంకర జలాశయ తటమునను న్నది విశాలారణ్యము అరుణకుమారుడును భటులును అందు ప్రవేశించి చెట్లను నరకుచు నచట నాకశాట నిర్మింప మొదలిడుటచే ఆప్రదేశమునందలి చిరకాల శూన్యతకు భంగము వాటిల్లెను. అది నగరమునకు దూరమగుటచే నితరులెవ్వరు నచ్చటికి రాకుండిరి.

మధూలికకై యచటి యడవి నరకుచు అరుణకుమారుని బృందము పనిచేయుచుండెనని యందరికిని తెలిసెను అది రాజుచే నామోదింపబడిన దర్యు. కావున ప్రజలెవ్వరును ఆవిషయమై మరేవిధముగను చర్చింపరైరి.

దట్టముగ నలమికొనియున్న లతాకుంజముల మధ్య యరుణుడును మధూలికయును ఒక సంధ్యాసమయమున సుఖాసీనులై యుండిరి. ఆ నిబిడ కాననమున నవాగతులనుచూచి గూండ్లకు చేరుచున్న పక్షులు కోలాహల ధ్వానము లొనర్చుచుండెను.

"మధూలికా! ఇక నాల్గుజాములో పిక పట్టుము! తెల్లవారునరికి ఈకోసల రాజధానియగు శ్రావస్తీదుర్గమున నీవు పట్టాభిషిక్త వయ్యెదవు- రాజ్యబహిష్కృతుడనై ఇన్నినాళ్ళ కష్టకష్టములు పడిన నేనీ రాజ్యమున కధిపతి నైదును..."

"మీ యుద్యమము మిగుల భయావహముగ నున్నది! రాజకుమారా! తమవెనుక నున్న సైనికులు కేవలము నూర్గురు మాత్రమే! వినను ఇంతటి సాహసము!"

"చూడు! రాత్రి మూడవ యామమున నావిజయయాత్ర! తెల్లవారగనే విజయవార్త!"

"ఐనచో...విజయముపై తమకు పరిపూర్ణ విశ్వాసమున్నదన్నమాట!"

"నిశ్శంకగా! ఈరాత్రి నీకుటీరమునకే గడుపుము. తెల్లవారునరికి శ్రావస్తీ రాజమందిరమునకే కొకలీలా నికేతనమగును."

మధూలిక ముఖము సంతోషముద్రితమైనది. వినను అరుణుని నూర్చిన శుభకామనలు శంకాయతములగుటచే యద్విగ్నమై మాటి మాటికి లేచి యేదియో ప్రశ్నించుచుండును. అరుణుడామెనునమాధాన పరచుచుండును. ఇట్లు కొంతసేపు గడచిన పిమ్మట అరుణునికి సంకేతధ్వని వినబడెను. తోడనే ఆతడు లేచి మధూలికా! ఇప్పుడంధకారమధికతరమైనది. నీకుటీరమునకు నీవు కూడ కడుదూరము పోవలసియున్నది. నేటి నాయుద్యమము ప్రాణములతోడి కైతవము. అర్ధరాత్రిలోపలనే ప్రారంభిక కార్యములను ముగింపవలెను. ఈ రాత్రికి కసెలవు. అదృష్టమును గ్రహించుచో మనసమాగమము దయమునసే!" అని వేగముగ నడచుచు వెడలిపోయెను. మధూలిక! ఆమె లేచి యెంతో తడవవటనే నిలచినది. ఆమెమార్గము కంటక సమాకీర్ణము. ముండ్లను తప్పించుకొని నడచుచు నామె నిజనివాసమువైపు పురోగమింపసాగెను.

ఎటుచూచినను గాఢాంధకారము నిండియుండెను. ఆకాశము చీకటిలో దారితెన్నులు తెలియక మధూలిక నడచి పోవుచుండెను. ఆమె మనము భయంకరమైన క్రాంతికి లోనగుచుండెను. హృదయమున మార్దవ మాధుర్యములు వినష్టములయ్యెను. ఆమె కట్టెదుట భయదేవత వికలనర్తన మొనర్చుచుండెను. "ఒకవేళ అరుణుడు తన యుద్యమున విఫలుడైనచో...? అబ్బ! రాజభటులాతని బంధింతురు. ప్రభుత్వ మాతనిని దండించును...ఛ, ఛ.....నే నేల యట్టి యశుభమును శంకించుచుంటిని?"

అరుణుడు నిశ్చయముగ విజయియాను! ఐనచో? ఆహా! నేనెంతటి దేశద్రోహమును కాంక్షించుచున్నాను! మగధ రాజ్యమునకును కోసలమునకునుబిరకాలవైరము అరుణుడు మగధరాజ పుత్రుడు! అతనికి నా దేశము- దానినయగుటయా? అబ్బబ్బ! అటులెన్నటికిని కాదు. నేనాతని దానిని! అతని యడుగులకు మడుగులొత్తుట నాకర్తవ్యము! కాని...ఒకవిదేశీయుడికి నాన్వలాభమునకై...దేశమును వశమొనర్చుట దెంతటి నీచకార్యము?-

ఆనాడు- నాకాభూమి నను గ్రహించిన దినమున కోసల నరేంద్రుడు నన్ను 'సింహమిత్రుని పుత్రికాయని సంబోధించినాడు- ఆనంబోధనమునందెంతటి గౌరవము, ఆభిజాత్యము, ఇమిడియున్నవి! తన ప్రాణములనొడ్డి కోసలరాజ్యపు గౌరవమును రక్షించిన సింహమిత్ర మహావీరుని దుహితనగు నేను నేనేమి చేయుచుంటిని? దేశద్రోహము! ప్రియసఖై ప్రజాద్రోహము! అబ్బ!"

నడచుచున్న మధూలిక యొక్కసారి స్థబ్ధయయ్యెను. "మధూలికా! ఆగు! దేశద్రోహమామాను!" అనుచు కుడొకడు మధూలికను బంధించి తన యశ్వముపై కొనివచ్చుచుండెను.

కోసల రాజ్యమునకు రాజధాని శ్రావస్తి. శ్రావస్తి దుర్గమునదివరకెందరో భిన్న భిన్న సంశీయులగు చక్రవర్తులు పరిపాలించియుండిరి. ఆ దుర్గము నేడు పరిమిత సంఖ్యగల చుటువారక్కలనున్న గ్రామములకు మాత్రమే యాధిపత్యము వహించుచున్నది. వినను ఆ రాజ్యపు పూర్వ వైభవముల స్వర్ణగాథలు యెన్నియో ఆ దుర్గమునకు మిగిలియున్నవి.

మహారభసమున నాయర్ధరాత్రి సమయమున ద్వారమువైపు వచ్చుచున్న సైనికులను చూసి ద్వారపాలకులార్చర్య చకితులైరి. అశ్వికుల దళ మచ్చట యాగగనే - ఉల్కాపతనమువలె - సేనాపతి యశ్వమునుండి క్రిందికి దిగి, ప్రధాన ప్రతీహారితో నిట్లనెను. "అగ్నిసేనా! మన దుర్గమున నెంతమంది సైనికులున్నారో చెప్పగలవా?"

"సేనాపతికి జయము; రెండువందలమంది యున్నారని మనవిచేయుచున్నాను."

"ఐనచో వెంటనే వారిని సమీకరించుము. అందు నూర్గురు సైనికులను తీసికొని నీవు నిశ్శబ్దముగ దుర్గమునకు బైట దక్షిణ దిశకేగుము? ఏ విధమగ నలికిడియు కారాదు సుమా!" 'చిత్తము' అనుచు అగ్నిసేనుడు వెడలిపోయినపిమ్మట సేనాధిపతి యానతి ప్రకారము మధూలిక బంధములు నడలింపబడెను. ఆమెను వెంటరమ్మని సంకేత మొనర్చుచు సేనాధిపతి రాజమందిరమున ప్రవేశించెను.

మహారాజు నిదురించుటకు సిద్ధముగానుండగా, ప్రతీహారులు సేనాపతిరాక నరింగించి యాతని సావధానుని నొనర్చిరి. రాజు సేనాపతిని- ఆతనితోనున్న మధూలికనుచూచి ఏమియు తోచక చంచలుడయ్యెను.

"మహారాజా ఈ స్త్రీవలననే నేనీయకాలమున తమ కడకురావలసి వచ్చినది..."

మహారాజు స్థిరదృక్కులతోచూచి "మధూలికా మరల నేల వచ్చితివి! నీ వడిగిన భూమిని నీకిచ్చితిని! ఆనేల భాగువడలేదాయేమి? లేక ఏవైన యితర అవరోధములున్నవా?" అని ప్రశ్నించి సేనాపతీ! దుర్గమునకు దక్షిణ దిశనున్న భూమి నీమె కొసగితిని. ఈమె సింహమిత్రుని పుత్రిక! బహుశా ఆ భూమినిగూర్చి ప్రస్తావించుటకే నీవిటు వచ్చితివను కొందును."

"ప్రభూ! అందులకు కాదు. ఈమెకు తామొసగిన భూభాగము నుండియే గుప్తశత్రువెవ్వడో ఈ రాత్రి దుర్గము నాక్రమించుకొనుటకునన్నాహ మొనర్చుచున్నాడట! నన్నుమార్గమున నిరోధించి యావర్తమానం మెరిగించిన దీవనితయే!"

రాజు ఎర్రబారిన కనులతో 'మధూలికా! ఇది నిజమేనా?' అని ప్రశ్నించెను. ఆమె జ్ఞాపకుడా సమావృతయై "ఔను మహాప్రభూ" అని కంపమాన నాందుము ప్రత్యుత్తర మొసగెను. "ఐనచో - సేనాపతీ సైనికుల నాయత్తపరచి నీవు పురోగమించుము సుందుము. నేనిదే వెంటనే వచ్చుచున్నాను! అని యానతిచ్చి రాజు సేనాపతినిపంపి మధూలికతో నిట్లనెను "సింహమిత్రుని కొమరితవైన నీవు కోసల రాజ్యమునకు మేరలేని యుపకారమొనర్చితివి! నకాలమున నీవు సమాచారము నందించుట సర్వోత్తమ పురస్కారమున కర్హమైనసత్కృత్యము! నుంచిది! అమ్మాయీ! అక్షరాలా అమరవీరుడగు సింహమిత్రుని దుహితవు! నీవిచ్చటనే యుండుము. నేనిదేపోయి యచ్చటి యద్దంతుల యంతము చూతును."

మధూలిక యదటనుండగనే మహారాజు వెడలిపోయెను. అరుణకుమారుని యుద్యమము ప్రాధమికావస్థలో నుండగనే బంధితుడయ్యెను. ఆరాత్రి సమయమునకే శ్రావస్తిదుర్గము శత్రువు చేతబడకుండ సురక్షితమైన వార్త పట్టణమున ప్రకటింపబడెను. జనులందరును జయఘోషము లొనర్చుచు రాజప్రాసాదము కడకు వచ్చిరి. తెల్లవారినది. నభామంటప మంతయు దర్శకులతో నిండియుండెను. బంధితుడైన అరుణుని చూచుచు జనులెల్లరును హుంకారములొనర్చుచు, క్రుద్ధులై 'వధింపుడు! వీనిని చంపుడు' అని యరచుచుండిరి.

మహారాజు జనజాక్యమును సేకరించి అపరాధియగు 'అరుణునికి మరణదండన విధింపబడెనని ప్రకటించినాడు.

పిమ్మట మధూలిక పిలిపింపబడెను. ఆమెమతిభ్రష్ట వలెవచ్చినభామముఖమున నిలువగా, మహారాజు ఆమెనిట్లు సంబోధించెను.

మధూలిక మౌనము వహించి నిలచెను. మహారాజు "మధూలికా, నాకీరాజ్యమునందు సొంత భూమి యెంత యున్నదో- దానిని పూర్ణముగ నీకు పారితోషికముగ నిచ్చుచున్నాను అనెను.

మధూలిక, బంధితుడైన అరుణుని వైపు చూచుచు "మహాప్రభూ, వలదు. నాకేమియునక్కరలేదు. మన్నించుతురుగాక!" అనెను.

బంధితుడైయున్న యరుణకుమారుడిక కొలది నిమిషములలో వధ్యస్థలమునకు కొనిపోబడనున్నను, ఆ సమయమున ఆతని ముఖమునందు నవ్వులు కిరటములై యప్పొంగుచుండెను. ఆతని ముఖమండలమును- అందలి వికటహాసములను చూచి, మధూలిక కన్నులు అగ్నికణములయ్యెను.

ఆమె లోకమును చూడయత్నించినది. కాని, కన్నులనావరించిన యశ్రు తరంగములు దృష్టిని నిరోధించుచుండెను. ఆమె తనను తాను లోనికి చూచుకొనెను. ఆ వేడి చూపులామె యంతరంగము జొక్కవరి దహింపమొదలిడెను.

"మధూలికా, నీ విప్పుడు రాజ్యాంగమును గ్రహించు బహుమానమును సరిగ్రహింపక తప్పదు. రాజ్యమునకు నీవొనర్చిన సేవను పరిగణించుచో నేనిచ్చిన బహుమానమత్యల్పము! నీకింకేమైన వలయుచో వేడుము- నేనీరాజ్యమునకు ప్రతినిధిని; శాసకుడను. నీవు కోరినదెంతటి పారితోషికమైనను సరే- అనుగ్రహించుటకు సంసిద్ధుడను" అని కోసల నరేంద్రుడు పైచ్ఛస్వరమున పలికెను.

"ఐనచో-మహారాజా! నేనేమి అడిగిన నదియే యనుగ్రహింతు నంటిరి. కావున నాకుకూడ 'మరణదండన' నే యనుగ్రహింతురుగాక! నేను కోరునట్టి పారితోషికమిదియే ప్రభూ!" అనుచు మధూలిక యరుణ కుమారుని కడకు నడచినది. ఆతని నరనసే నిలచినది. "ఏమి! దేశమున కమోఘమైన సేవనొనర్చిన నికా మరణదండన? వీలు పడదు- మధూలికా, నీవు స్వస్థచిత్తమున నుంటివా?" అని రాజు ప్రశ్నించెను. "ప్రభూ, నేను పూర్ణమైన చిత్తస్వాస్థ్యమునుండియే తమ నిట్లు వేడుచున్నాను... సింహమిత్రుని పుత్రికను! కోరిన పారితోషికమీయగలమని తామే యానతిచ్చితిరి. కావున నాకు మరణదండనను విధింపుడు. ఈనా కడపటి కోరికను మన్నించినచో అది మన కోసల రాజ్యమునకు మాయని మచ్చయై నిలచును! అనుమతింపుడు."

మధూలిక యరుణునితో బాటురితీయబడెను. ఆస్థలమున శ్రావస్తి దుర్గమునకు దక్షిణభాగమున- జలాశయపు టొడ్డుననే మధూలిక కు సమాధి నిర్మింపబడెను.

ప్రతివత్సరమును ఇంద్రపూజా మహోత్సవమున ప్రజలు తండోపతండములుగ వచ్చి మధూలికసమాధిని దర్శింతురు. ఆనాడు మహారాజు స్వయముగ నాసమాధిపై పూలమాలనుంచి శ్రద్ధాంజలి నర్పించును.

"మధూలిక త్యాగమయి! ప్రియసఖికై సర్వమును త్యాగమొనర్చినది. కాని...దేశమునకై ప్రియసఖితో పాటు తనసుకూడ బలిదానమొనర్చినది. అనుపమానమైన దేశభక్తి! అనుచు ఆమె జీవితమును జానపదులు నాటికిని నేటికిని కథలుగా చెప్పికొనుచుందురు. ఆమె కదియే అర్హమైన పురస్కారము!

——

చామలపల్లి గ్రామ పాఠశాల పరిస్థితి

నల్లగొండ, జన 17

చామలపల్లి గ్రామం నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాకు చెందినది. ఈ గ్రామంలో కొన్నాళ్ళ క్రితం ప్రభుత్వం మరియు ప్రజల పరస్పర సహకారాలతో ఒక పాఠశాల భవనం నిర్మింపబడియుండెను. ఈపాఠశాలలో కొన్ని రోజులవరకు ఒకేఒక ఉపాధ్యాయునిచే విద్యార్థులకు విద్యాబోధన జరిగినది. కాని రెండు మూడు మాసములనుంచిఉన్న ఒక ఉపాధ్యాయుడు కూడా పాఠశాలకు రావడంలేదని తెలియుచున్నది. ఉపాధ్యాయుడు లేనికారణంగా పాఠశాల భవనానికి తాళం వేయబడినదట. గ్రామస్థులు గత్యంతరంలేక ఒక ప్రయివేట్ ఉపాధ్యాయునిచే బాలురకు విద్యాబోధన చేయించుకొనుచున్నారు

కథానిక:-

అగ్ని ప్రమాదం

శ్రీ బి. విద్యాసాగర్

గడియారం ఆరు గంటలు కొట్టింది. సురేష్ పులికిన్చడి నిద్రలేచాడు. "అబ్బో! ఆరయి పోయిందే!" అంటూ తనలో గొణుక్కున్నాడు.

గబగబా మంచంమీదనుండిలేచి, వెంటనే ముఖం కడుక్కున్నాడు. ఈ లోపల చంద్రమ్మ 'టీ' కాసే ప్రయత్నంలోవుంది. సురేష్ ముఖం కడుక్కుని టవల్‌తో తుడుచుకుంటూ తన గదిలోకి వచ్చాడు.

"ఇంకా "టీ" కాయడం కాలేదా?" అంటూ కేకవేశాడు.

"అయిపోవచ్చిందండీ!... ఒక్క అయిదు నిముషాలు ఓపిక పట్టండి" అంది చంద్రమ్మ వంటింట్లోనుంచి.

"నాకు టైమయిపోయింది..... నీకోసం నేను కాచుకు కూర్చోలేను! హోటల్లో టీ త్రాగివెళ్ళుతాను" అంటూ సమాధానంకోసం ఎదురు చూడకుండా అతను వాకిట్లోకి వెళ్ళిపోయాడు.

చంద్రమ్మ నిశ్చాంతపోయింది. ఆమెకు భర్త ప్రవర్తన చాలా బాధ కలిగిస్తున్నది. అతను యిలా నిర్లక్ష్యంగా వెళ్ళిపోవడం యిదిమొదటి సారి యేమీకాదు. ప్రతిరోజూ యిలాగే వెళ్ళిపోతున్నాడు.

సురేష్ వొక మోటారు కంపెనీలో 'మెకానిక్'గా పనిచేస్తున్నాడు. ఉదయం ఆరు గంటలకల్లా అతను కంపెనీలో హాజరుగా వుండాలి. అందుకే అతనీరోజు పులికిన్చడి నిద్రలేచాడు. ఇంట్లోవున్నప్పుడు కూడా అతను భార్యతో సరిగామాట్లాడడు. ఈ విచిత్ర ధోరణికి కారణము యేమిటో చంద్రమ్మకు అర్థం కావటంలేదు. ఆమె పెండ్లి అయిన కొత్తలో సురేష్ సరిగా నే వుండేవాడు. ఎప్పుడూ హుషారుగా కబుర్లు చెపుతూ నవ్వుతూవుండేవాడు. అటువంటివాడు యిలా ఎందువలన మారిపోయాడో ఎవరికీ అర్థం కావటంలేదు.

సురేష్ బయటికి వెళ్ళిన కొద్ది నిముషాలలో, చంద్రమ్మ 'టీ' కాయడము పూర్తయింది. ఆమె గ్లాసులో పోస్తూవుండగా, ప్రక్క యింట్లో వుంటున్న సుమిత్రి లోపలకు వచ్చింది.

"రండి, రండి! ఈ మధ్య బొత్తిగా మా యింటివైపుకే రావడము మానేశారు!" అంటూ చంద్రమ్మ కూర్చున్న చోటినుంచి లేచి మరో గ్లాసు తీసుకురావడానికి వెళ్ళబోయింది. సావిట్లోవున్న పెట్టె వొకటి కాలికి తగిలి క్రింద పడిపోయింది. ఆ పెట్టెలో సురేష్ పనిముట్లు కొన్నివున్నాయి. కొన్నింటిని అతను తనతోకూడా తీసుకు వెళ్ళాడు.

చంద్రమ్మ క్రింద పడ్డ చప్పుడు విని, సుమిత్ర గబగబా సావిట్లోకి వచ్చి చంద్రమ్మను లేవతీసింది.

"మీరు వచ్చి లేవదీశారు కనుక సరిపోయింది లేకపోతే, యిలాగే పడివుండేదానిని" అంది చంద్రమ్మ కుంటుకుంటూ నడుస్తూ- చంద్రమ్మ కొద్దిగా అవిటిది. ఆవిడ కాళ్ళు కొద్దిగా వంకరగావుంటాయి. అందువలన నడుస్తున్నప్పుడు యేదైనా గట్టిగా కాలికి తగిల్తే కూలబడిపోతుంది.

"మీ ఆయిన యింతకుముందే కార్ఖానాకు వెళ్ళినట్లున్నారు!" అంది సుమిత్ర.

"అవునండి! ఇంతకుముందే వెళ్ళారు. టీకాస్తున్నాను. ఇంతలోనే వెళ్ళిపోయారు...మళ్ళీ కాసేపటిలో వస్తారేమో!" అంటూ చంద్రమ్మ వొకగ్లాసులో 'టీ' పోసి సుమిత్రకు యిచ్చింది.

ఇద్దరూ 'టీ' త్రాగారు. సుమిత్ర నరదాగా యేదో కబుర్లు చెప్పింది. కాసేపుండి యింటికి వెళ్ళిపోయింది.

... ...

గడియారం యెనిమిది గంటలు కొట్టింది. సురేష్ అద్దెకు వుంటున్న యింటి యజమానురాలు కాంతమ్మగారు యెందుకో కిటికీ లోనుంచి చూస్తే బయట పెద్దహడావుడిగా వస్తున్నట్లు కనిపించింది. ఆవిడ ఖంగారుపడుతూ యింట్లోనుంచి బయటకు వచ్చింది. ఇంకేముంది! చూస్తే సురేష్ వుంటున్న యిల్లు దగ్ధమవుతోంది. ఆవిడ నుండెలు బాదుకుంటూ "అయ్యోయ్యో! కొంపలు అంటుకుంటున్నాయి" అంటూ కేకలు వెడుతూ సురేష్‌వున్న యింటివైపుకు పరుగెత్తింది. ఆవిడ కేకలువిని మరి కొందరు పోగయినారు. అంతా ఆ యింటి ముందు గుమికూడారు. ఒకరిద్దరు ధైర్యంచేసి లోపలకు వెళ్ళదామనుకున్నారు కాని పొగ ఎక్కువగా వుండటంవలన మంటలు విపరీతంగా లేవడంవలన, యెవరూలోపలకు వెళ్ళలేకపోయారు.

ఇంతలో సురేష్ అటువైపు రావడంచూసి కాంతమ్మగారు హడావుడిగా వెళ్ళి చెప్పింది.

"నాయనా! ఇల్లు తగలబడిపోతోందయ్యా! లోపల చంద్రమ్మ యేమయిపోయిందో, యేమిటో!"

సురేష్ నిలువునా నీరయిపోయాడు. అయినా వెంటనే తమాయించుకుని, కాంతమ్మగారితో వెళ్ళి వాళ్ళ యింట్లో వొక దువ్వటి తెచ్చుకుని, దానితో లోపలకు వెళ్ళాలని ప్రయత్నించాడు. కాని మంటలు మరీ యెక్కువయిపోవడంవలన, అతను లోపలకువెళ్ళలేకపోయాడు. ఇంట్లోనుంది చంద్రమ్మ ఆర్తనాదమాత్రం బిగ్గరగా వినిపిస్తోంది. కాని యెవరూ వెళ్ళి ఆమెను రక్షించలేకుండా వున్నారు.

ఇంతలో అగ్నినిర్వాపకదళంవారు వచ్చారు. గబగబా నీళ్ళుచిమ్ని మంటలు ఆర్పడానికి పూనుకున్నారు. ఫైర్ యింజనులు నాలుగూ వొకేసారి పని ప్రారంభించినాయి. అందువలన త్వరలోనే మంటలు ఆర్పగలిగారు. మంటలు ఆరిపోయినాక, లోపలకు వెళ్ళి చూస్తే చంద్రమ్మ పూర్తిగా కాలిపోయివుంది. శవం గుర్తుపట్టడానికి వీలులేనట్లుగా తయారయింది.

సురేష్ పెద్దపెట్టున యేడుస్తున్నాడు. భార్యా వియోగానికి అతను అంతగా పరితపించటము చూసి సుమిత్రి కొద్దిగా ఆశ్చర్యపడింది. ఎందువల్లనంటే, ఆమెకు సురేష్ తన భార్యను సరిగా చూడటంలేదని అప్పటివరకే తెలుసును. అందువలన, అతను భార్య మరణించిగా పెద్ద బాధ పడడని అనుకుంటూవుండేది!

పోలీసువారికి, యిల్లు తగలబడిపోయిన విషయం తెలియచేశారు. వారు వెంటనే వచ్చి, యిల్లు తగలబడిపోవడానికి కారణమేమయివుంటుందో పరిశోధించటానికి పూనుకున్నారు. ఆరోజు శవానికి అంత్యక్రియలు జరిగినాక, సురేష్‌ను పోలీస్ ఇన్‌స్పెక్టర్, స్టేషన్‌కి పిలిపించి కొన్ని ప్రశ్నలు వేశాడు.

"ఇల్లు యెందువలన తగలబడిపోయిందనుకుంటున్నారు?" అని అడిగాడు.

"ఏమో! నాకేమి తెలుసు! నేను వచ్చేటప్పటికే తగలబడిపోతోంది"

"అదినాకే! మీకు యెవరి మీద అనయినా అనుమానం వుందా!"

"నాకు యెవరిమీదా అనుమానం లేదు. ఇల్లు ప్రమాదవశాత్తు తగలబడిపోయిందనుకుంటున్నాను."

"ప్రమాద వశాత్తుఅంటే మీ ఉద్దేశం?"

"మాయింట్లో 'టీ' కాచుకునేందుకు 'స్టవ్' ఒకటి ఉంది. దాని మంటలు యేమన్నా లేచి యిల్లుతగలబడిపోయిందేమో నని అనుకుంటున్నాను".

"ఏమి! స్టవ్ మంచిది కాదా?"

"అవునండీ! ఈ మధ్య సరిగా పని చేయటంలేదు. దానిని వెలిగించగానే, పెద్దపెట్టున మంటలు వస్తూవుంటాయి".

"దానిని బాగు చేయించలేకపోయారా!".

"ఏదీ! ఈ మధ్యనే చెడిపోయింది బాగుచేయిద్దామనుకుంటు వుండగానే తు ప్రమాదం మూంచుకు వచ్చింది" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

"మీరికవెళ్ళవచ్చును"అన్నాడు ఇన్‌స్పెక్టర్‌కు. సురేష్‌బరువుగా అడుగులు వేసుకుంటూ బయటికివచ్చాడు. ఇన్‌స్పెక్టర్ ఎందువల్లనో, సురేష్ నిజం చెప్పటం లేదనిపించింది. అందువలన అతను వెంటనే రంగారావుకు కబురుచేశాడు. అతను ఒకప్రయివేటు డిటెక్టివ్!

రంగారావు రాగానే. ఇన్‌స్పెక్టర్ విషయమంతా పూసగుచ్చినట్లు చెప్పాడు. అతనికి కూడా యిల్లు యెందువల్ల తగలబడి పోయిందో అర్థం కాలేదు. కాని పరిశోధిస్తే, అసలు విషయం కనుక్కోగలనని అతనికి గట్టినమ్మకం.

మర్నాడు సురేష్ వుంటున్న యింటికి సమీపంలో వుంటున్న యిళ్ళకువెళ్ళి అక్కడ కొంత 'వాకబు' చేశాడు. ఎవరికీ, యిల్లు తగలబడి పోవడానికి కారణం సరిగా తెలియదు. రంగారావు, సుమిత్రను కొన్నిప్రశ్నలు వేశాడు.

"మీరు చంద్రమ్మగారిని బాగా యెరుగుదురా!".

"ప్రక్కపోవడమే మిటండి! వాళ్ళు ఈ ఇంట్లోకి అద్దెకు వచ్చిన రోజునుంచి ఎరుగుదును".

"ఇల్లు తగలబడి పోయిన రోజున, మీరు చంద్రమ్మగారిని చూశారా!".

"అవును! చూశానుఉదయం ఆరు గంటలవేళ ననుకుంటాను! మాయింట్లో కాఫీపొడి అయిపోతే, చంద్రమ్మగారింటికి వెళ్ళాను. వాళ్ళయింట్లో కాసేపువుండి తిరిగి వచ్చాను".

అయితే చూడండి! వాళ్ళఇంట్లో 'స్టవ్' ఒకటి వుందట! నిజమేనా!"

"నిజమేనండి! అది సరిగా పని చేయటం లేదు. నేను వెళ్ళిన రోజున కూడా చూశాను".

"మీరు వెళ్ళేటప్పటికి ఆవిడ ఏమి చేస్తున్నది?".

"'టీ' కాస్తున్నదండి. నేను వెళ్ళగానే నాకుకూడా యిచ్చి తను తుర్చుకుంది. అప్పుడే 'స్టవ్' సరిగా మంట చేయటంలేదు- కొద్దిగా మంటలు వేస్తుంటే, నేనువెంటనే ఆర్పేశాను".

"ఉంటే, ఆ స్టవ్‌తో వంటచేసుకుంటూ వుండగా ఈ ప్రమాదం జరిగిందని సురేష్ అంటున్నారు. మీ అభిప్రాయమేమిటి?".

"ఏమో! అది నిజమేఅయి తుండవచ్చును. ఎందుకంటే, 'స్టవ్' మంటలు లేచిందంటే, వెంటనే ఆర్పడంకూడా కష్టమే! నేను అప్పటికి ఒకటి రెండుసార్లు చంద్రమ్మనుమందలించాను ఈ పాడు 'స్టవ్'ను పుపయోగించి కంటే, హాయిగా మంటతో వంటచేసుకుంటే మంచిదని ఆవిడకు నలహాకూడా యిచ్చాను. ఆవిడ వినలేదు".

తర్వాత రంగారావు, సురేష్‌ని పిలిచి కొన్నిప్రశ్నలు వేశారు.

"స్టవ్ మూలంగా మీభార్య మరణించిందని మీరు పోలీసు స్టేషన్‌లో చెప్పారు. ఇది నిజమే నంటారా?".

మమ్మాటికి నిజం!".

[నాలుగవపేజి చూడుడు]

అద్భుతమైన 6వ వారము
Cecil B DeMille's
THE TEN COMMANDMENTS
ది టెన్ కమాండ్‌మెంట్స్
(పంచరంగుల చిత్రము)
PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్.
ఫోన్: 6555.
నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి
* జయసింహ *
మినర్వా టాకీస్ - సికింద్రాబాద్.
(Cima) చమ్రియా విడుదల.

కిర్లోస్కర్

(1888 లో స్థాపించబడినది.)

ఇనుప నాగళ్లు

మంచి పంటను పండించాలంటే భూమికి సరి వంతమైన సాగునీటికావాలి. మంచి సాగునీటి సరియైన పనిముట్లపై ఆధారపడి వుంటుంది. ఈ యోచనతో రైతులు కిర్లోస్కర్ నాగళ్లనే కోరుకుంటారు. ఎందుకంటే అవి గట్టిగా వుంటి యితర అడ్డంకులు కలుగజేయకుండా ఎల్లకాలం మన్నుతాయి. మూడు తరాలుగా రైతులు వీనిని ఉపయోగించుచున్న విధమునే వీనికి చాలినంత విపారను. నేల గుణానికి సరిపోవు విధంగా నాగలిని ఎన్నుకోండి.



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి (సౌత్ మరాఠా)

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరములో సేల్స్‌డిపో ఆఫీసు:

మెసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

4-5, దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

మీరు వెచ్చించు రూపాయివల్ల

రు. 25 000, రు. 10,000, రు. 5,000

లేక

మొత్తము విలువ రు. 85,000, గలిగిన 185 బహుమతులలో ఒక దానిని సంపాదించవచ్చును.

పై బహుమతులలో ఏ ఒక్కదానిని గెలుచుటకు 188 అవకాశములు గలవు.

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క ఒకరూపాయిటికెట్‌ను నేడే కొనండి.

టికెట్లు అమ్ముఏజంట్లకు మొత్తము విలువ రు. 15,000 గల బహుమతులు మరియు అదనముగా మంచి కమీషను దొరుకును.

టికెట్లు స్థానిక ఏజంట్లను లేక రాఫిల్ కమిటీ కార్యాలయం, స్టోన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4 నుండి లభించును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయమునుండి లేక:- ముఖ్య కేంద్రములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీల నుండి, ఆంధ్ర బ్యాంకులు మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్-చిత్తూర్ నుండి పొందవచ్చును.

(saba)

అమ్మకమునకు

(1) బాగా పని చేయుచున్న వోల్టస్ మోటార్ కార్. టెక్నికల్ అంచనా విలువ: రు 4,500/-

(2) హైక్లాస్ ఫర్నిచర్ రు. 5,000/-

(3) 1780 చ. గ. విస్తీర్ణము బంగ్లా టెక్నికల్ అంచనా విలువ: రు. 80,000/-

ఆర్డర్లు కోరబడుచున్నవి:

తనిఖీ వేళలు:- ఉ॥ 9-0 గం॥ నుండి 12-0 గం॥ మరియు సా॥ 3-0 గం॥ నుండి 5-30 వరకు.

ఎస్. కేశవయ్యంగార్ - సీతామనోహరి,

ఆంధ్రా యువతీమండలి యెదుట, బర్కత్‌పురచౌరస్తా, హైదరాబాద్-వ

జాగ్రత్త! నకలును చూచి మోసపోవద్దు

సరియైన అసలు గుర్తులను చూచి కొనండి

★ ★ ★

త్రీ స్టార్స్ క్వీన్ బ్రాండి

తయారు చేయువారు దశరథ్ అండ్ కో, మైసూరు

మీరు కొనేముందు ముఖ్యమగు మూడు విషయములను గమనించండి.

సీసా మూతపై దశరథ్ అండ్ కో అండ్ ఇరాని మైసూరు

లేబిలుపై నలుపు మరియు బంగారు రంగుగల అక్షరములు.

తయారు చేయువారు

దశరథ్ అండ్ కో, మైసూరు

DASARATH & Co., MYSORE

అన్ని బ్రాండి దుకాణములలో దొరకును

ఖమ్మం జిల్లా సమస్యలు

తాలూకామండలకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో చర్చ

(మా-వి)

ఖమ్మంమెట్టు, జనవరి 18

ఖమ్మం జిల్లా తాలూకా, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు ఈ నెల 15 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుగారి అధ్యక్షతన సమావేశమయినారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల శాఖా మాత్యులు గౌ॥ శ్రీ దామోదరం సంజీవయ్య, రాజ్యసభ సభ్యులు శ్రీయుత ఎన్.నరోత్తమరెడ్డి, శ్రీయుతులు జలగం కొండలరావు ఎం. ఎల్. ఎ శీలం సిద్ధారెడ్డి ఎం. ఎల్. సి. హీరాలాల్ మోరియా ప్రధానకార్యదర్శి, కోటపున్నయ్య, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎం. ఎల్. ఎ. కొలిపాక కిషన్‌రావు పర్సా శ్రీనివాసరావు తదితర ప్రముఖులు హాజరయినారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఆయా జిల్లాల స్థానిక సమస్యల పరిశీలన నిమిత్తము జిల్లాకొక మంత్రినీ, ప్రదేశ్ లెవల్‌లో వున్న ఒక అధికార పక్షం నాయకుని ఏర్పాటు చేస్తూ ఖమ్మం జిల్లాకు శ్రీయుత మంత్రిగారినీ, నరోత్తమ రెడ్డిగారినీ ఏర్పాటు చేసింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గడచిన పాదయాత్రలో గడించిన అనుభవాలు ప్రజలసమస్యలు మరియు జిల్లాలో ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు జరుగుతున్న కష్టనిష్ఠురములను స్వయముగా కార్యకర్తల ముఖతానమగ్రి పరిశీలనలు, తన్నివారణోపాయాలు జరిపేనిమిత్తం ఈసమావేశం ఏర్పాటు చేయబడింది.

కార్యకర్తల్లో చాలామంది మాట్లాడిన విషయాలలో రైతులకు, ప్రభుత్వాధికారులద్వారా మరియు కార్యాలయాల ద్వారా జరుగుతున్న అవకతవకలు గూర్చి వివరంగా చర్చించారు.

మొత్తంమీద రాష్ట్రమంతటా ఈనాడు వున్న సమస్యలలా వుంటి ఖమ్మం జిల్లాలో ఈక్రింది ప్రత్యేక సమస్యలు విరివిగావుండి కాంగ్రెస్‌ను, కార్యకర్తలను దిగ్భ్రాంతులను చేస్తున్న విషయం యథార్థం.

ప్రభుత్వోద్యోగుల్లో అన్నిరకాలకు చెందిన లంచగొండిపరులు ఈ నాడు ఎక్కడబడితే అక్కడ విరివిగా కనిపిస్తున్నారనేది, ఈ నాడు హెచ్చుగా అందరి అనుభవంలోనూ కనిపిస్తున్న సత్యం. రెవిన్యూ, పోలీసు, అబ్కారీ, అటవీ మొదలయిన ప్రభుత్వ ప్రధాన శాఖలలో చెప్పనలవిగాని లంచగొండితనం కలదు.

ఈ లంచగొండితనం ప్రప్రథమంగా గ్రామ కరణాలవద్దనుంచి ప్రారంభం అవుతుంది. ఇది ప్రాతిపదిక. వీరు రైతుల నటిపెట్టుకొని ప్రతి నిత్యము ఏదోయొక పనిలో లాగడానికి ప్రయత్నిస్తుంటారు. ప్రతిసంవత్సరంమామూళ్ళని, అడుక్కోళ్ళని ఇలా ఎన్నో రకాల సుంకాల్ని ప్రజానీకము మీద రుద్దుతుంటారు. ఒకవైపువున్నలభారం అధికంగా మోయవలసివచ్చిన ఈతరుణంలో రైతులకుజలగలాప్రాద్దునలేస్తే ఈ గ్రామ దేవతయారౌతాడు. రెండుగ్రామాలమధ్యన, సరిహద్దులలో వున్న గట్టు నెంబర్ల, పేర్ల తారుమారు చేసి ఈ సంవత్సరం పట్టావున్న వ్యక్తిపేరు మరో సంవత్సరానికి కనిపించకుండా చేస్తారు. ఇలాగే ఇబ్బందుల తెమల్చుకొనుటకు అరకు పదిరూపాయలు ఎలాంటివారైనా ఇచ్చితీరాలి.

ఇక తహశీల్ కచేరీ, డిప్యూటి కలెక్టరు ఆఫీసు విషయంచెప్ప నక్కర్లేదు. 20 సంవత్సరాలనుంచి పెండింగ్‌లో వున్న కేసులు కూడా లేకపోలేదు. అక్కడికి వెళ్ళి అడిగితే దిక్కూ మొక్కూ వుండదు. దానికి అధికారుల ఏమాత్రం శ్రద్ధ ఇవ్వకపోగా అపైళ్ళు నష్టపోయినట్లుకూడా వారి కేమాత్రము దృష్టిలో వుండవు.

పూర్వం శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు, 'లావు సీ' కమిటీలను నియమించడం జరిగింది. బంచరాయి పోరంబోకు భూములు, బీద ప్రజలకు హరిజనులకు పంచి పట్టా యివ్వించవలసినదిగా అట్టికమిటీలకు పూర్తిఅధికారం ఇవ్వటం జరిగింది. ఆ కమిటీ ఎంతమంది పేర్లయితే రెవిన్యూ కార్యాలయాలకు అందజేసిందో వారికీనాటికీ ఆ భూములు పట్టా కాలేదు. మామూళ్ళు దర్శించుకున్న ఏకొద్దిమంది కలవారికో పట్టా మంజూరి అయింది. మిగతావారి పైళ్ళు కూడా లేకుండా పోయినవి.

రిజర్వు ఫారెస్టు అధికారుల ప్రవర్తనవట్ల పలువురువ్యతిరేకాభిప్రాయాలను వెలిబుచ్చారు.

తక్కావీ అప్పులు న్యాయంగా దొరుకవలసినవారికి దొరకడం లేదు. బంచరాయి, పోరంబోకు యినాము భూములు తాతముత్తాతల నుంచి సేద్యం చేసుకుంటున్నవాటికి యింతవరకు భూమిశిస్తు చెల్లిస్తున్నా పట్టాలు లేవు. ఇందువలన వీరందరికీ రైతాంగానికి న్యాయంగా రావలసిన తక్కావీ, సహకార పరపతి సంఘాల ఆర్థిక సహాయం లభించకుండా పోతోంది.

ఖమ్మం ప్రాంతంలో వెనుకబడిన జిల్లాలు ఇల్లెందు, బూర్గుంపాడు తాలూకాలు.

ఇల్లెందు తాలూకాలోని పెద్ద పెద్ద యినాందారులు, నవాబుల పేరిట పట్టావున్న భూములు, వాటిని సేద్యం చేసే రైతుకు పట్టా యివ్వించకుండా అలాగే వుంచారు. దీనివల్ల ఇనాందారులు ఎడతెగకుండా కలిగించే అష్టకష్టాలు భరించలేనివిగా వున్నాయి.

కొన్ని భూములు. తెలియని అమాయకులను వంచించి ఈ యేడు ఒకని పట్టాలో నమోదు అయితే మరునటి సంవత్సరం మరొకనిపేరుతో వుంటవి. ఇదేమిటని చర్చిస్తే, నేనేం చేయను? రెవిన్యూఇన్స్పెక్టరు చేశాడు. అని సమాధానం వస్తుంది.

కొత్తగూడెం ప్రాంతంలో సార్వజనినమైన ప్రభుత్వాసుపత్రిఇంతవరకు పర్జలందరికీ ఉపయోగపడటం లేదు

జిల్లాలో కమ్యూనిస్టులు తమ బలాన్ని, ప్రజల సానుభూతిని కోలుపోతున్నామనే భయంతో అక్కడక్కడా దౌర్జన్యపద్ధతులకు దిగజారుతున్నారు. కొన్నిప్రాంతాలలో హత్యలకు కూడా పూనుకొంటున్నారు.

వీటన్నిటి సమగ్ర పరిశీలన ఇంతవరకూ జరుపబడలేదు. కావున ప్రభుత్వం వెంటనే వాటి విచారణ జరిపించాలి.

ఈ పైవిషయాలమీద సమగ్రమైన చర్చకు సుమారు వాలుగు గంటలు పట్టింది.

ఈ చర్చల సమీక్షిస్తూ శ్రీ నరోత్తమ రెడ్డిగారు తమపాదయాత్రానుభవంలో సుమారు 50 గ్రామాలలో కూడా ప్రజలనుండి ఇలాంటి ఇబ్బందులను, అసౌకర్యాలను విన్నానని, హరిజన వాడలకువెళ్ళితే తమకు ఈవాటికి హృదయం తరుక్కుపోయిందనీ. వారి సమస్యలు త్వరలో పరిష్కరింపబడాలని లేనిచో వచ్చే ఎన్నికలలో వారిని వెళ్ళి ఓటుఅడిగే అధికారం ఉండదనీ అభిప్రాయపడినారు.

ప్రభుత్వం ఈ విషయమై సమగ్ర పరిశీలన జరుపుతోందని, ఇప్పటి యీ సమస్యలను కూడా పరిష్కరించ గలదని స్పష్టపరిచారు.

శ్రీ సంజీవయ్యగారు పైచర్చలన్నీ సమగ్రంగా విని ఈవిషయాలన్నీ తమ కెంతో ఆందోళనను కలిగిస్తున్నవనీ, వివిధ ప్రాంతాలలోని విషయాలన్నీ క్రోడీకరించుకొని ప్రభుత్వయంత్రాంగంలో త్వరలో మార్పు తీసుకరావడానికి సాయశక్తులా కృషి చేస్తామనీ చెప్పారు.

శ్రీయుతులు శీలంసిద్ధారెడ్డి, కొలిపాక కిషన్‌రావు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, మచ్చా వెంకట్రామయ్య, దుగ్గిరాలరామిరెడ్డి, ఎస్. నారాయణరెడ్డి, లక్కినేని నర్సయ్యగారలు మాట్లాడారు.

సంక్రాంతి సారస్వత సమావేశం

ఇందూరు, జన 17

భారతీయ విజ్ఞాన సమితి ఇందూరు (నిజామాబాద) పక్షమున నూతన వైశ్య పాఠశాలా భవనమున జిల్లా విద్యాశాఖాధికారియగు శ్రీ రాధాకృష్ణమూర్తి బి. ఎ. బి.ఇ.డి గారి అధ్యక్షతన సంక్రాంతి సారస్వత సమావేశముజరిగినది. ఆర్మూరు హైస్కూలు అధ్యాపకులు శ్రీ దోపపాటి ఆంజనేయశర్మ ఎం ఎ. బి.ఇ.డి గారు 1920 నుండి 1945 వరకు గల నవ్యాంధ్ర సాహిత్యరీతులను సమీక్షించుచు తమ యుపన్యాసమును వినిపించిరి. తర్వాత ఫడిభట్ల వేంకటప్పయ్య బి.ఓ.ఎల్. గారు సంక్రాంతిని గురించి యితర కవులరచనలను తమ రచనను మధురముగా గానము జేసిరి. తర్వాత విద్వాన్ శ్రీ టి బి. కృష్ణమాచార్యులుగారు జ్యోతిశ్శాస్త్ర రీత్యా సంక్రాంతి ప్రాముఖ్యమును వివరించిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసము చివర సంస్కృతి సభ్యతలను పోషించుటకు ప్రజలెల్లరు కంకణము కట్టుకొనవలెనని యుద్బోధించిరి. సమితి అధ్యక్షులు శ్రీ టి. నరసింహంగారి కృతజ్ఞతలతో, సమితి ఉపాధ్యక్షులు శ్రీపార్సి పెద్దరాములు గుప్తగారి అల్పాహార విందుతో సమావేశము జయప్రదముగా సాగినది.

.....

నల్లగొండ బస్సుస్టాండ్ వద్ద అసౌకర్యం

నల్లగొండ, జన 18

నల్లగొండ ఆర్.టి.సి. బస్సుస్టాండ్ వద్ద వెయిటింగ్ రూమ్‌లు లేక ప్రయాణికులు చాల అవస్థపడుచున్నారు. నల్లగొండనుండి వివిధ ప్రాంతములకు పయనించు ప్రయాణీకుల సంఖ్య అధికము. వీరికి తగుసౌకర్యాలు కల్గింపక తమ రాబడినిమాత్రమే ఆర్. టి. సి. అధికారులు చూచుకొంటున్నారు.

ఎండవేడిమి మరియు ప్రతికూల వాతావరణానికి ఆగలేక బస్సులో నైనా ఎక్కి కూర్చుందామంటే బస్సు బయలుదేరుటకు కొద్ది నిముషాలు ముందుగాని ప్రవేశం దొరకదు వాని లోకి.

చైనా జానపదగాథ:-

పిల్లిపేరు

మింగ్ రాజవంశీయుల కాలంలో (1368-1644) చైనాదేశంలో సాహిత్యం బాగా అభివృద్ధిలోకి వచ్చింది. "పశ్చిమ జేళాలయాత్ర" (హ్యీయబి) అన్న మహాకావ్యం భారతీయ జానపద సాహిత్యానికి యెంతో ఋణపడి ఉన్నది. ఇందులోని ప్రధానపాత్ర అయిన సన్‌పుకుంగ్ అనే వానరుడు చైనీస్ జానపద సాహిత్యానికి చెందినవాడైనప్పటికీ ఇందులో సందేహంలేదు. అయినప్పటికీ దీనిలో భారతీయ సాహిత్య ప్రభావాలు కొన్ని కనబడతాయి. రామాయణంలోని హనుమంతునికీ, ఈ వానరపాత్రకూ మధ్య అనేక సామ్యాలు కనబడతాయి. చైనీస్ మహాకావ్యంలోని ఆ వానరుడు దేవతలతోనూ, రాక్షసులతోనూ జరిపే పోరాటాలు మనకు హనుమంతుని చర్యలను స్మరణకు తెస్తాయి.

ఒకొక్కప్పుడు భారతీయకథలు యథాతథంగా చైనీస్ సాహిత్యంలో ఉదాహరింపబడుతూ వచ్చాయి ట్యుయాన్ చింగ్ ఉదాహరించిన నీతికథ అలాంటి వాటిలో ఒకటి.

ఒకడు ఒక పిల్లిని ఎంతోప్రేమతో పెంచుకొంటుండేవాడు. దానిమీద తనకుగల ప్రేమకొద్దీ దానికి "పులి" అని పేరుపెట్టాడు. అలాఉండగా ఒకనాడతని స్నేహితుడొకడువచ్చి "పులి చాలా బలమైన జంతువే కావచ్చు కాని అది డ్రాగన్ జంతువంత బలమైనది కాదు. కాబట్టి పిల్లికి డ్రాగన్ అని పేరుపెట్టు" మరొకరు వచ్చి, "డ్రాగన్ పులికంటే బలమైన జంతువేకావచ్చు కాని అది స్వర్గానికి పోవాలంటే మేఘాలమీద వెళ్ళవలసివస్తుంది. కాబట్టి డ్రాగన్ కన్నా మేఘాలే గొప్పవి. అందువల్ల నీ పిల్లికి మేఘం అని పేరుపెట్టు" అన్నారు" మేఘాలను వాయువు దూది పింజల్లాగ ఎగరగొట్టివేస్తుంది. కాబట్టి మేఘాలకన్నా వాయువే గొప్పది. అందువల్ల వాయువుఅన్న పేరు బాగుంటుంది" అని మరొకరన్నారు. "గాలి యెంతశక్తిగలదైనా గోడకు కాకినట్లయితే రెండవవైపుకు వెళ్ళలేదు. కాబట్టి పిల్లికి గోడ అని పేరుపెడితే బాగుంటుంద"ని వేరొక మిత్రుడన్నాడు.

"గోడ యెంతగట్టిదయినప్పటికీ ఎలుక దానిని తొడవేసినట్లయితే వట్టిన కూలిపోతుంది. కాబట్టినీపిల్లికి ఎలుక అని పేరుపెట్టు," అని ఒక పెద్దమనిషి అన్నాడు చివరికి అతని పొరుగున ఉన్న పెద్దమనిషి నవ్వుతూ ఇలాఅన్నాడు: "ఎలుకలను పిల్లి పట్టి తంపెయ్యగలదు. కాబట్టి మీ పిల్లికి పిల్లలన్న పేరే ఉండనివ్వండి. దాని వ్యక్తిత్వాన్నెందుకు పోగొట్టాలి?"

ఈకథ మన ప్రపంచం అన్ని ప్రాంతాల్లోనూ కనబడుతుంది. కాని ఇది భారతదేశంలో పుట్టిందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. ఎందువల్లనంటే యీకథ మనకు సంస్కృతభాషలోని "కథాసరిత్సాగరం" లోనూ, "పంచతంత్రం" లోనూ కనబడుతుంది. భారతదేశంనుండే ఇది చైనా, జపాన్ దేశాలలోపాటు ప్రపంచం అన్ని ప్రాంతాలకూ పయనించింది.

దోమలను నిరోధించే నూతన మిశ్రమం

కనుగొనబడిన నూతన రసాయనిక దుర్గం

అల్వానా, జన 17

దోమలను నిరోధించగల ఒక రసాయనిక పొరను ఉడంలో నిర్మించే ఒక నూతన విధానాన్ని అమెరికా మధ్య పశ్చిమ రాష్ట్రం, ఇల్లినాయ్ స్టేట్ యూనివర్సిటీ కీటక శాస్త్ర ఆచార్యుడు విలియం ఆర్. హార్స్‌ఫాల్ కనిపెట్టారు.

అమెరికాలో విరివిగా ఉపయోగింపబడే క్రిమిఘ్నులలో ఒకటైన డిడిటి (డైక్లోర్-డైఫినైల్- ట్రైక్లోరో ఫేన్) మిశ్రమాన్ని వెర్మిక్యూలైట్‌తో కలిసి శ్రీ హార్స్‌ఫాల్ ఉపయోగించారు- అభ్రకం మొదలైన పదార్థాలతో తయారుచేసే వెర్మిక్యూలైట్‌ను కొంచెం వెచ్చచేసి అతిసూక్ష్మమైన మాత్రలుగా తయారు చేయవచ్చును- అవి డిడిటికి వాహనాలుగా పనిచేస్తవి. వెర్మిక్యూలైటు జడమైన మిశ్రమం-

.....

సమాచారశాఖపారిశ్రామిక ప్రదర్శనంలో తెరచిన స్టాలులో నేటి రాత్రి 7 గంటలకు సమాచార మంత్రి శ్రీ వి. బి. రాజు వినోద కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, జనవరి 20

ఉ॥ 6-30సుప్రభాత్ [ఎ-6], 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కె- అక్కాజీరావు: వీణ (విజయవాడనుండి కిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మహ్మద్ కుతుబ్‌ఉద్దీన్ నిజాం, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 హైదరాబాద్ లిపి వలె, 1-50 తె-వా, 2-00 పయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 పాఠశాల లకు (ఉర్దూ) 2-50 వాద్యసంగీతము [6], 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండికిలే) 3-30 విరామసంగీతం, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడమున కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీలో కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని, 7-45 శ్రోతలఉత్తరాలకుజవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము [ఉర్దూ], 8-00 శ్రోతలు కోరిన పాటలు [6], 8-30 పి- విశ్వనాథం: వీణ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఝుంకియారూపకము [ఉర్దూ] రచన: కె-ఎస్-మల్లిక్, 10-00 ఆంగ్లంలో ఫీచర్, 10-30 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 1-30 వాగీశ్వరి నారాయణ్, 1-50 హైదరాబాద్ ఎ వలె, 2-10 పయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 వాగీశ్వరి నారాయణ్, 2 50 హైదరాబాద్ ఎ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె 7-45 భక్తి గీతావళి [ఎ-6], 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతము (6), 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 కె- అక్కాజీరావు: వీణ, 7.45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 లలితసంగీతం [ఎ-6], 1-00 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే), 1-30 పి- జయవంతీదేవి (6), 1-40 టి-పి-సుబ్రహ్మణ్యం పిళ్ళై: నాదస్వరం 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 3-30 శ్రోతలు కోరిన పాటలు, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు [హైదరాబాద్ నుండి కిలే). 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని, 7-45 అపురూప కీర్తనలు డి- పాండురంగ రాజు, 8-00 కె-అక్కాజీరావు వీణ, 8-30 లలితసంగీతం (6), 9-00 ఆం-వా, 9-15 తిల్లాన: ఓలేటి వెంకటేశ్వర్లు. 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము, 10-00 సాత్తూర్ ఎ-జి- సుబ్రహ్మణ్యం (ఎ-6). 10-30 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

భూగర్భంలో సరస్సు

మాస్కో, జన 19

ఉజ్బెకిస్తాన్‌లో సుమారు 200 మీటర్ల లోతున భూగర్భంలో అనేక వందల చదరపు కిలోమీటర్ల వైశాల్యంగల ఒక పెద్ద సరస్సు కనుగొనబడింది. ఆ ప్రాంతంలో ప్రతివిన నూతులన్నిటిలో నీరు అత్యధికంగా జోరుగా పైకి వచ్చింది. పత్తితోటలు, పండ్లతోటలు, ధాన్యతోటలు వేయబడిన అనేక వందల ఎకరాల ఎడారి ప్రాంతానికి నీటివనరులు కల్పించడానికి సరస్సు వుపయోగించబడుతూంది. మరికొంత భూమిని సేద్యం చేయడానికి అక్కడ 40 నూతులు తవ్వబడతాయి. "నూర్ అటా" పర్వత శ్రేణి పాదాలవద్దగల ఈడు భూమి గర్భంలో ఒకనది వున్నట్లు కనుగొనబడింది. దాని నీరు కూడా సేద్యానికి వుపయోగించబడుతూంది

[టాస్]

ఉస్మానియా దవాఖానా, మరియు సరోజినీ దేవి హాస్పిటల్ ఇతర డాక్టర్ల సంప్రదింపుల కంటోన్మెంట్ రోడ్డు కిమ్మతులో వాల్గవంతు తక్కువ 12 గంటల లోపల తయ్యారు కాగలవు.

మేనేజరు షోరూం

డా॥ లుఖ్మాన్‌గారు

జనతా ఆప్టీషియన్

కంటి అద్దముల నిపుణులు, నేత్ర చికిత్సకులు న్యూ వసంత్ విహార్ లాడ్జి, ఎదురుగా నిజాం పాహి రోడ్, హైదరాబాద్.

ఫోన్: 5141.

ఉచితము

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో మా స్టాల్ నెంబర్లు 432,433 దర్శించిన మా అభిమానులకు ఈ ప్రకటన కటింగ్‌కు మారకములో మా కామిల్ స్పెషల్ ఇంక్ కాంపిల్ బాటిల్ ఒకటి ఉచితముగాబహూకరించబడును

కామిలిన్ ప్రయివేట్ లిమిటెడ్.

బొంబాయి - 16

నాణ్యమైన 4 వ సంయుక్త వారము.

అన్నపూర్ణావారి

* మాంగల్యబలం *

నిర్మాత: డి. మధుసూదనరావు.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.

తారాగణం:- సావిత్రి, నాగేశ్వర్రావు, బేబిశశికళ, రేలంగి, సూర్యకాంతం, కన్నాంబ.

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

రామా - వరంగల్.

నవయుగ విడుదల.

(Trupix)

శివమహాత్తరవారం

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి

పార్వతీకల్యాణం

సాగర్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6.0, 9 30 గం॥

మరియు మార్కండేయ- వరంగల్.

ఫిమ్రియా విడుదల.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

కె. ఎస్. ఫిలిమ్స్

చల్తీకానామ్ గడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, సజ్జన్, ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

అశోక్ హైదరాబాద్. & మనోహర్ సికింద్రాబాద్.

విజయ విడుదల.

(Trupix)

అగ్ని ప్రమాదం

[రెండవ పేజి తరువాయి]

"నరే! అలాగే అనుకుందాము! ఫ్లష్ నుంచి మంటలు లేచిన వుప్పుడు మీ భార్య వెంటనే దూరంగా పారిపోవచ్చునే! ఇల్లంతా అంటుకుని, తనుకూడా తగులబడి పోయేంత వరకూ. ఆమె అక్కడే ఎందుకు వుంటుంది?''.

''ఎందుకు వుండకూడదు! ఆమె కొద్దిగా అవిటిది—ఎక్కడన్నా క్రింద పడ్డదంటే, మళ్ళీ వెంటనే లేవలేదు'' రంగారావుకు కొద్దిగా—అనుమానం వేసింది. అక్కచేవున్నమనుష్యుడు వెంటనే శ్రీశ్రీంచాడు.

"చండశ్శుగారు నుంటుకూ నడుస్తూవుంటుందా?''.

"అవునండి! ఆవిడ మొదటినుంచి సరిగా నడిచేదికాదు. కాలికి ఏదైనా గట్టిగా తగిస్తే, వెంటనే అక్కడపడిపోయి, మళ్ళీ ఎవరన్నా వచ్చి లేవదీస్తే తప్ప లేవలేదు- నేను వెళ్ళిన రోజునకూడా ఆవిడ ఇంట్లో నడుస్తూ వొకసారి పడింది''.

"ఏమి! ఎందువలనని''

''సావిట్లో యేదో పనిమీద్లుపున్న పెట్టె ఆవిడకాలికి తగిలింది. వెంటనే క్రిందపడిపోయింది. నేనెళ్ళి ఆవిడను లేవదీశాను.''.

ఇంక అడగవలసిన విషయాలేమి లేవనుకుని, రంగారావు తన యింటికి వెళ్ళిపోయాడు. ఇంతవరకూ సేకరించిన సమాచారం వలన యిల్లు యెలా తగలబడి పోయిందో సరిగా తెలియడంలేదు. సురేష్ చెప్పినట్లు 'ఫ్లష్' మూలంగా యిల్లు అంటుకున్నదంటే నమ్మశక్యం గాకుండా వుంది. ఫ్లష్ నుంచి మంటలు లేస్తే, చంద్రమ్మ వెంటనే దూరంగా పారిపోవచ్చు! కనుక సురేష్ చెపుతున్నదంతా అబద్ధం అయివుండాలి.

నాలుగురోజులపాటు, రంగారావ్ పరిశోధనజరిపి, సురేష్ తనభార్యను హత్యచేయటంకోసం, యింటికి నిప్పంటించాడని నిర్ణయానికి వచ్చాడు. పోలీసు ఇన్స్పెక్టర్‌కి ఈ విషయం తెలియచేసి, సురేష్‌ని వెంటనే అరెస్టు చేయించాడు. ఇన్స్పెక్టరుకు తన పరిశోధనల వలన సేకరించిన సమాచారం వివరించాడు.

"సురేష్ మాటలు నేను మొదటినుంచి నమ్మలేదు. అతని దినచర్య జాగ్రత్తగా పరిశీలించటం వలన కొంత సమాచారం నేను సేకరించగలిగాను...అతనికి రాధఅనేఆమెకూ సంబంధం వుంది. ఇది చాలారోజులు నుంచి జరుగుతున్న వ్యవహారం! ఈ విషయం పూర్తిగా యెవరికి తెలియదు...అతనిభార్యకు ఈ విషయం కొద్దిగా అర్థమయి ఉంటుంది. అందువలన ఆమెభర్తను మందలించటానికి పూనుకుంది. కాని సురేష్ ఆమె మాటలు వినకుండా ఆమెను నిర్లక్ష్యముగా చూడటం మొదలు పెట్టాడు. కాని రానురాను సురేష్‌కు ఒకపెద్ద బ్రతిబంధకం అయిపోయింది, ఆమె పీడ యెలా వదిలించుకోవాలా అని అతను కుట్రపన్నుతున్నాడు.

ఇల్లు తగలబడి పోయిన రోజున అతను ఉదయం 6 గంటలకు కార్ఖానాకు వెళ్ళాడు. కాని మళ్ళీ 7 గంటలకల్లా యింటికి తిరిగివచ్చి, చప్పుడు చేయకుండా వంటగదిలోకి చేరాడు. సరిగ్గా ఆ సమయానికి చంద్రమ్మ వక్షమీద పడుకుని వుండటం వలన అతనిరాక గమనించ లేదు. అందువలన సురేష్ ఆమెకంట పడలేదు.

సురేష్ గబగబా కిరసనాయిల్ సీసాతో, దగ్గరలోవున్న కిరసనాయిల్ సీసాలోనిది, యింట్లోవున్న వస్తువులమీద వొలకబోసి, నిప్పుఅంటించాడు. అందువల్లనే, యిల్లుచాలా త్వరగా తగలబడిపోయింది.

ఇకపోతే, యింట్లోవున్న చందర్శమ్మ, బయటికి రావాలని ప్రయత్నించి ఉంటుంది, కాని మంటలలో చిక్కుకొని అక్కడే పడిపోయి ఉంటుంది- అసలే కుంటుతూ నడుస్తున్నది. అందువలన, గబగబా బయటికి పారిపోవాలని ఆ సుకున్నా, ఆవిడకు సాధ్యంకాదు. ఈ విషయం సురేష్‌కు తెలుసును కాబట్టే అతను యిల్లు తగలబెట్టి, భార్యను చంపటానికి పూనుకున్నాడు.

అతనిపథకం సరిగానే పనిచేసింది. కాని ఒకచిన్న పొరపాటు చేశాడు. అతను యింట్లోనుంచి వెళ్ళిపోయేముందు [అంటే, బస్సుఅంటించివెళ్ళిపోయినప్పుడు] తన వస్తువులు వున్న పెట్టె చేతపుచ్చుకు పోయాడు. అవంటే, అతనికెంతో అభిమానం! తెల్లవారి లేస్తే వాటితో ఎంతో ఉపయోగముంది. అందువలన, అవి మంటలలో నాశనమయి పోవడం అతనికి యిష్టం లేకపోయింది. పని ముట్లు కూడా తగులబడిపోతే, తనకు క్షణం గడువదని అతను వాటిని తనవెంట తీసుకువెళ్ళాడు- అదే అతను చేసిన పొరపాటు.

సుమిత్రి చెప్పినదానినిబట్టి ఆరోజు పనిముట్లు (ఒక పెట్టెలో) ఆ యింట్లోనే ఉన్నాయని తెలుస్తున్నది- కాని మంటలు చల్లారేకమునకు దొరికిన వస్తువులలో అవి కనిపించలేదు. కనుకతప్పకుండా వాటిని సురేష్ జాగ్రత్తగాతీసుకవెళ్ళిపోయి వుంటాడని తెలుస్తున్నది. వాటిని బట్టిచూస్తే ఆరోజు ఉదయం ఏడు గంటలవేళ, అతను భార్యకుతెలియకుండా యింట్లోనుంచి వెళ్ళిపోయేముందు [అంటే, బస్సుఅంటించివెళ్ళిపోయినప్పుడు] తన పనిముట్లు వున్న పెట్టె చేతపుచ్చుకు పోయాడు. అవంటే, అతనికెంతో అభిమానం! తెల్లవారి లేస్తే వాటితో ఎంతో ఉపయోగముంది. అందువలన, అవి మంటలలో నాశనమయి పోవడం అతనికి

(ఒక ఆంగ్లకథ ఆధారంగా)

ప్రభుత్వోద్యోగుల్లో సామర్థ్యం క్రమశిక్షణ

పెరగాలని కేంద్ర రెవిన్యూ పౌర వ్యయమంత్రి ఉద్బోధ

బొంబాయి, జనవరి 18

ప్రభుత్వ ఉద్యోగులలో క్రమశిక్షణ సమర్థత ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాల్సి ఉన్నదని రెవిన్యూమరియు పౌరవ్యయ కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డిగారు ఇక్కడ పేర్కొన్నారు.

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవిన్యూ మినిస్టీరియల్ ఆఫీసర్స్ యూనియన్ [ఇన్‌కమ్‌టాక్సు] రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రెడ్డిగారు ఇన్‌కమ్‌టాక్సు ఉద్యోగులలో సమర్థత ఉండవలసిన స్థాయికన్నా తక్కువగా ఉన్నదని ఉన్నతాధికారుల అభిప్రాయమై ఉన్నదని స్వీయ మరియు జాతిప్రయోజనాల దృష్ట్యా వీరు క్రమశిక్షణను సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. తమ కోర్కెల సాధనకై ఉద్యోగులు ప్రదర్శనలను ఇతర పద్ధతులను అనుసరించరాదని ఇతర విధముల వీరు తమ ఇబ్బందుల ప్రభుత్వానికి తెలుపుకొన వచ్చునని సలహా ఇచ్చారు. ప్రభుత్వం రెండవ పేకమిటి సిఫారసుల యథాతథంగా అమలు పరచగలదన్న హామీగూడా లేదని ప్రభుత్వం ఇతర విషయాల పెక్కింటిని దృష్టిలోనికి తీసుకొని వ్యవహరింపవలసి ఉండగలదని వివరించారు.

దక్షిణ భారత వాణిజ్య మండలి

ఫిబ్రవరి 20న ప్రాంతీయ సమితి సమావేశం

హైదరాబాద్, జనవరి 18

ఫిబ్రవరి 20వ తేదీన దక్షిణభారత వాణిజ్య మండలి ప్రాంతీయ సమితి తొలి సమావేశానికి గవర్నర్ భీమసేన్ సచార్ ప్రారంభోత్సవంచేస్తారు. మైసూర్, కేరళ, మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌లనుండి దాదాపు 60 మంది డెలిగేట్లు ఈ సమావేశానికి హాజరు కాగలరు.

ఫిబ్రవరి 21, 22 తేదీలలో ఆంధ్రప్రదేశ్ వ్యాపారస్తుల తొలి మహాసభ జరుగుతుంది- ముఖ్యమంత్రి సంజీవ రెడ్డి ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ రెండు సమావేశాలందు ఆహార ధాన్యాలు వ్యాపార వాణిజ్యాలు పరిశ్రమలు పన్నులకు సంబంధించిన వివిధ సమస్యలు చర్చకు రాగలవు.

జూబ్లీహాలులో సమావేశాలు జరుగుతవి.

—....

ప్రబంధ పఠనాగోష్ఠి

ముస్తాబాద, జన 17

స్థానిక నవోదయ సమితి పక్షమున సంక్రాంతి వర్షదిన సందర్భమున శ్రీ జోగావర్షయ్యగారి అధ్యక్షతన సమితి కార్యాలయములో ప్రబంధ పఠనాగోష్ఠి జరిగినది. శ్రీమాన్ న.చ.వేదాంతాచార్యులగారు శ్రీనాథునిశృంగార నైషధములోని "హంసదౌత్యము"ను పండిత పామర జనానురంజకంగా వివరించిరి. పురజనులు, ఉపాధ్యాయ బృందము, స్థానికోన్నత పాఠశాల విద్యార్థులు సమావేశములో పాల్గొన్నారు- దాదాపు రెండు గంటల సాహిత్యగోష్ఠి తర్వాత ఉపాధ్యాయుల కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది-

స్త్రీలకు గుమస్తాగిరిలు పనికిరావు

రెడ్డిబాలికా వసతిగృహ రజతోత్సవంలో ముఖ్యమంత్రి సలహా

(స్వ. వి.) హైదరాబాద్, జనవరి 17

బాలికలు పెద్దపెద్ద పరీక్షలలో ఉత్తీర్ణులగుటయేకాక, స్త్రీలకు ఉండవలసిన వినయము, కోమలత్వము, స్త్రీత్వమును పోగొట్టుకొనకుండా ప్రవర్తనను కాపాడుకొనవలెనని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్బోధించారు.

ఈరోజు సాయంత్రము నారాయణగూడెంలోని రెడ్డిబాలికా వసతిగృహ రజతోత్సవము ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. వసతిగృహసమక్షమున శ్రీమతి రంగమ్మ ఓబల్ రెడ్డి స్వాగతోపన్యాసమిచ్చారు.

కేరళ గవర్నరు బూర్గుల రామకృష్ణారావు, ఒ పుల్లారెడ్డి ప్రభృతులు శుభసందేశములు పంపారు సంయుక్త కార్యదర్శిని శ్రీ మతి వసుమతీదేవి నివేదికనుచదివారు. శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ యీ వసతి గృహము గడచిన 26 సంవత్సరములలో కావించిన మహోన్నత సేవను ప్రశంసించారు. రాజబహద్దరు వంటి త్యాగవురుషువిచే స్థాపింపబడిన ఈ సంస్థకు సరియైన ఆర్థిక సహాయం లభించలేదని నివేదికవలన తెలుస్తున్నదనీ అధ్యక్షులగు శ్రీ పింగిలి వెంకటరామారెడ్డిగారు తలుచుకుంటే వారొక్కరే ఆ బాధ్యతను తీసికొనగలిగి యుండియు, ఎందుకు ఆ పని చేయలేదో అని విచారము తెలిపారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని తగు సహాయమియ్యవలెనని కోరారు. స్త్రీలకు ప్రాచీన కాలమునుండి నేటికి గూడా గొప్పతనమున్నదనీ వేదమంత్రములు, దంపతుల పేర్లలో మొదట భార్యపేరుండుట మున్నగునవి ఇందుకు తార్కాణమనీ ఆయన ప్రస్తావించారు. రామాయణమంతా సీతాదేవికొరకును, భారతమంతా ద్రౌపది కొరకును జరిగింది. కుంతి వీరనారిగా భాసించింది. దత్తమండలాల్లో ఇప్పటికి తన మగని ఎవరైనా చంపినచో మరల ఆతనిని చంపినిచే స్త్రీలుచాలమంది గాజులుతీసి వైధవ్యమును అనుభవించరన్నారు. నేడు స్త్రీ వైద్య, ఉపాధ్యాయ వృత్తులే సమంజసమైనవనియు, గుమాస్తాగిరి పనికి రాదయు సలహానిచ్చారు. వసతిగృహ అభివృద్ధికి శ్రీ పి. రామచంద్రారెడ్డిని ప్రత్యేకముగా శ్లాఘించారు.

శ్రీమతి యశోదారెడ్డి తమ ఉపన్యాసములో వేదకాలమున స్త్రీల గొప్పదనమునకు అనేక ఉదాహరణలిచ్చారు. నన్నయ, తిక్కనాదులు తమ కావ్యములలో స్త్రీల గౌరవం పోషించారనీ, కాలక్రమేణా పరిస్థితులు మారి బాల్య వివాహము; బహుభార్యాత్వము, దుష్ప్రవర్తన; అవినీతి ఆరంభమై పతనావస్థ వచ్చిందనీ, దినికిభాధ్యత శాలుమదేవనీఆమె పేర్కొన్నారు. రుద్రమదేవి, సాహసముల కొనియాడారు; పరదేశీయుల దంతయాత్రలయుద్ధములుకూడ స్త్రీల పతనమునకు కొంత కారణమన్నారు. నేటి స్త్రీలు బాలికలు తమ ఔన్నత్యం నిలుపబెట్టుకొనవలెననిపలహానిచ్చారు.

వసతిగృహ బాలికలు ప్రదర్శించిన వినోదకార్యక్రమం అనంతరం శ్రీమతి నీలం నాగరత్నమ్మ బహుమాన ప్రదానం, జాతీయగీతంతో సభముగిసింది.

అంబర్ చరఖాపై విద్వత్ గోష్ఠి

సరూర్ నగర్ లో జనవరి 22 వరకు

హైదరాబాద్, జన 18

ఈ నెల 15 నుండి ఖాదీ కమిషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ లో అంబర్ చరఖా ద్వారా నూలు వడకుటపై జరుగుచున్న విద్వత్ గోష్ఠిలో పదిరాష్ట్రాలకు చెందిన 120 మంది సూపర్ వైజర్ లు, ఇనస్పెక్టర్లు పాల్గొంటున్నారు. వీరు రోజుకు ఆరు గంటలపాటు అంబర్ చరఖాపై నూలు వడికి ఈ చరఖావల్ల మంచి రకం ఖాదీని ఉత్పత్తి చేసేపద్ధతుల గూర్చి చర్చలు జరుపుతారు. ఈ సంవత్సరం ఎన్ని చరఖాలపంచాలో ఖాదీ కమిషన్ కోటానునిర్ణయించుకొన్నది. స్వామి రామానందతీర్థ ఈవిద్వత్ గోష్ఠికి జనవరి 15వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. చిన్నతరహా పరిశ్రమలకు సాంకేతిక నిపుణులు కావాలని కావున సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొనవలసిదిగా కోరారు. ఈ గోష్ఠి జనవరి 22 వ తేదీవరకు జరుగుతుంది.

సత్తెనపల్లి తాలూకా యువజన సదస్సు

పెదకూరపాడు, జన 18

సత్తెనపల్లి తాలూకా. యువజన సదస్సు ఈనెల 10,11,12 తేదీలలో పెదకూరపాడులో జరిగింది. సదస్సు సందర్భంలో ఆటలపోటీలు, వైజ్ఞానిక పోటీలు జరిగినవి. గ్రామంలోని వివిధ పార్టీలపెద్దలు కార్యక్రమం జయప్రదమయ్యేందుకు కృషిచేశారు.

10,11 తేదీలలో ఆటలపోటీలు జరిగినవి. 11వ తేదీ రాత్రి సదస్సుసందర్భంలో గుంటూరు జిల్లా కాంగ్రెసు మాజీ కార్యదర్శి నెలకుదిటి వెంకటరావు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అభ్యుదయ రచయిత శ్రీ బొల్లిముంతశివరాంకృష్ణగారు మాట్లాడారు జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో యువజనులంతా కలిసి కట్టుగా కృషిచేయవలసినఆవశ్యకతను వివరించారు.

ఉపన్యాసాల అనంతరం నాటికలు: వ్యక్తిగానం, విచిత్ర వేషధారణలలో పోటీలు జరిగినవి.

12వ తేదీఉదయం ప్రతినిధుల సమావేశం ప్రారంభమైంది- ఉదయం 9గంటలకు ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి-వి- నారాయణరావుగారు యువజన సంఘ పతాకాన్ని ప్రతిష్ఠించటంతో కార్యక్రమం ప్రారంభమైంది- శ్రీ నారాయణరావుగారు యువజనసంఘ పతాక విశిష్టతను వివరించి పతాక ప్రతిష్ఠ కాపాడేందుకు కృషిచేయాలన్నారు-

ఆహ్వానసంఘం తరపున ఆహ్వాన సంఘ కార్యదర్శి ప్రతినిధులకు పెద్దలకు, స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసం గావించారు ఆయనతనప్రారంభోపన్యాసంలో ఇలా వివరించారు, "ఎందరో యువతీ యువకుల అశేష త్యాగాల ఫలితంగా మనస్వాతంత్ర్యం సంపాదించుకున్నాం. మన కొక రాజ్యాంగం రూపొందించుకొని సర్వ స్వతంత్ర రిపబ్లిక్ గా రూపొందించుకున్నాం. సోషలిస్టు లక్ష్యాన్ని మన జాతీయ లక్ష్యంగా భారత ప్రభుత్వం చేపట్టింది. జాతి పునర్నిర్మాణానికి, సోషలిస్టు గమ్యాన్ని చేరుకొనేందుకు పంచవర్ష ప్రణాళికల ద్వారా కృషి జరుపుకొంటున్నాం. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని జయప్రదమొనరించేందుకుగాను యువజను లందరు ఎవరెవరు పరాజకీయ పార్టీలకు చెందినా ఐక్యంగా కృషి చేయాలి. సమాజంలో ప్రబలుతున్న అవలక్షణాలను పోగొట్టుకొనటానికి, ప్రజలలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు సైతన్యాన్ని పెంపొందించేందుకు ఏకోన్ముఖంగా కృషి చేయాలి."

తరువాత గుంటూరుజిల్లా కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ నెలకుదిటి వెంకట్రావుగారు సందేశమిచ్చారు. "యువజనులంతా ఐక్యంగా కృషి సాగించేందుకు ఈనాడు ముందుకు రావటం శుభసూచకం ఆరంభ శూరత్వ కాకుండా పట్టుదలతో ఈనాడు చేసికొన్న నిర్ణయాలు అమలు జరిపేందుకు కృషి చేయాలి. యువకులంతా ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు కృషి ముందుకు నడపవలసిన బాధ్యత యువజనులపై నుంది. ఇతరదేశాలలో డబ్బుతో సంబంధిరించటం మనకు నష్టదాయకం- మనలో నైతిక విలువ పెంచుకోవాలి- అన్ని పార్టీలకు గమ్యం ఒకటే- మార్గాలలోనే తేడా- ఈనాడు మనం పోరాటం జరుపవలసింది దారిద్ర్యంమీదమాత్రమే అందరికూటమికి చెందిన యీ యువజన సంఘంద్వారా ముందుకు పోవాలి గ్రామస్థాయినుండి గూడా అభివృద్ధి సాగించేందుకు ఐక్యంగా కృషి చేయాలి- ఎవరి రాజకీయాలు వారు వదలిపెట్టరు, వదలి పెట్టనవసరంలేదు- అయినా మనలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పయనించటానికి ఆరాజకీయాలు అడ్డురావు మన బాధ్యతలను మనం నెరవేర్చాలి శ్రమదానం విషయంలో పోటీపడి పనిచేయండి."

తరువాత శ్రీయుతులు పి- వెంకటపతి, చిరుగుపాటి వీరయ్య కారుమంచి వెంకటేశ్వరరావు, వావిలాల గోపాలకృష్ణయ్యగార్లుసందేశాలనిచ్చారు. సదస్సు జయప్రదంగా జరగాలని కోరుతూ స్వామి సీతారాం, అవుల గోపాలకృష్ణమూర్తిగార్లు పంపిన సందేశాలు ఆహ్వానసంఘ కార్యదర్శి చదివారు.

వివిధ గ్రామాలలో ఉద్యమ పరిస్థితిని గూర్చి చర్చించిన అనంతరం ఈ దిగువ నిర్ణయాలు తీసికొన్నారు.

గ్రామ సంఘాల నిర్మాణం, ఆటల సౌకర్యాలు కల్పించుట రాత్రి పాఠశాలలు నెలకొల్పుట, గ్రామాలలో యువజనోత్సవాలు జరుపుట తక్షణ కార్యక్రమాలుగా స్వీకరించి కృషి చేయాలని, ఏప్రియల్ లో తాలూకా యువజనోత్సవాలు జరపాలనీ నిర్ణయించారు.

సుస్థిర ప్రపంచశాంతి సాధనకృషికి దోహదకరం గావాలని, అణ్వస్త్రాలను నిషేధించాలని, నిరుద్యోగ తీవ్రతను తగ్గించేందుకు, కుటీర, లఘు పరిశ్రమలు పెంపొందించాలని గుంటూరుజిల్లా స్టేడియం నిర్మించాలని, పోస్టుగ్రాడ్యుయేట్ తరగతుల ప్రారంభించాలని. కళాశాలల్లో రాత్రి తరగతులు ప్రారంభించాలని. సత్తెనపల్లిలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నెలకొల్పాలని, రిక్రియేషన్ క్లబ్‌లలో సాగుతున్న అవినీతిని అరికట్టాలని తీర్మానాలు చేశారు.

సభాప్రారంభంలో జోలియోక్యూరి, వున్నవ లక్ష్మీనారాయణ, తెన్నేటి మూర్తి, వాసిరెడ్డి భాస్కరరావు, మాదల వీరభద్రాచారి తదితర మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

సభా కార్యక్రమమంతా శ్రీయుతులు గుంటూరు రామాంజనేయులు, మక్కపాటి నరసింహారావు, పోసాని సత్యనారాయణగార్లు అధ్యక్షవర్గంగా ఉండి నిర్వహించారు.

శ్రీయుతులు దరిశి పానకాలరావు అధ్యక్షులుగాను, మక్కపాటి నరసింహారావు, అత్తోట శివరామకృష్ణగార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు బిక్కి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగాను, పోసాని సత్యనారాయణ, పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగార్లు సహాయ కార్యదర్శులుగాను, తూమాటి చలపతిరావు, పాతూరి గోపయ్య, సాంబశివరావు పి. వి. నారాయణ, జోనబోయిన కోటయ్య, కలవకూరి వెంకటేశ్వర్లు, భొట్ల వెంకట్రావు, నెలకుదిటి కోటేశ్వరరావు, జి.ఆర్- ఆంజనేయులుగార్లు సభ్యులుగాను నూతన కార్యవర్గాన్ని ఏన్నుకొనటమైనది.

పత్తెవపల్లి తాలూకా యువజన సదస్సు సందర్భంలో ఈనెల 12వ తేదీ రాత్రి 10 గంటలకు తాలూకా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ దర్శి పానకాలరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

బహిరంగ సభలో మొదట ప్రదేశ్ యువజనసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి సత్యనారాయణగారు యువజన సమాఖ్య ఆశయాలను, తాలూకా సదస్సు నిర్ణయాలను వివరించారు. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలు జయప్రదమొనరించేందుకు సోషలిస్టు గమ్యాన్ని చేరుకొనేందుకు సమాజములో ప్రబలుతున్న అవలక్షణాలను, సాంఘిక దురలవాట్ల నిర్మూలనకు యువజనులంతా ఎవరే రాజకీయ పార్టీకి చెందినా, యువజన సంఘాలలో చేరి మనజాతికి పుణ్యవల భవిష్యత్తును సాధించేందుకు ఐక్యంగా కృషి చేస్తూ పురోగమించాలని కోరారు.

కాంగ్రెస్ శాసనసభ సభ్యులు శ్రీ గణపా రామస్వామిరెడ్డిగారుపన్యసించారు. వారు తమ ఉపన్యాసంలో యిలా వివరించారు.

"బ్రిటిష్ సామ్రాజ్యవాదులను మన దేశంనుండి పోద్రోలిన తరువాత, స్వాతంత్ర్యం సంపాదించుకున్న తరువాత మన భవితవ్యత కుమనమే కర్తలమైనాం. ఈనాడు మనం పోరాటం జరుపవలసింది దారిద్ర్యంమీద, అవిద్యమీద, అనారోగ్యంమీద. మనప్రభుత్వం జాతీయ పునర్నిర్మాణంకోసం అనేక ప్రణాళికలను వేస్తున్నది. ఎన్నో పథకాలను తెస్తున్నది. వాటి నన్నింటిని జయప్రదంగా నిర్వహించుకోవాలంటే ముఖ్యంగా యువజనులు పుత్సాహంతోకృషిచేయవలసియుంది. ఎవరే రాజకీయ పార్టీకి చెందినా ఎవరికెలాంటి రాజకీయాభిప్రాయాలున్నా ప్రాథమికము. అభివృద్ధి కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు అంతా కలసి పనిచేయవలసిన అవసరమెంతైనావుంది. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన యువజనులు విభేదాలను కట్టిపెట్టి ఏకోన్ముఖంగా కృషి సల్పి సమాజాన్ని ముందుకు గొనిపోయేందుకు పథం కావలసినదశ వచ్చింది. సత్తెనపల్లి తాలూకా యువజనులందరిని సమీకరించి సంఘటిత పరచేందుకుగాను సదస్సు జరుపుకొనటం శుభసూచకం. గ్రామగ్రామాన ఈ విధంగానే యువజనులంతా సంఘాలను నిర్మించుకొని అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు, గ్రామాలను బాగుపరిచేందుకు మనజాతికి పుణ్యవల భవితవ్యతను సాధించేందుకు సంఘటితం కావాలి."

సత్తెనపల్లి తాలూకా రైతులసంఘ కార్యదర్శి శ్రీ మక్కపాటి మస్తాన్ రావుగారు ఐక్యయువజనోద్యమావశ్యకతను, తెల్పిసత్తెనపల్లి తాలూకా సదస్సులో వివిధ రాజకీయాభిప్రాయాలు గల యువజనులు పాల్గొనటం, వివిధ రాజకీయాభిప్రాయాలుగల నాయకులు పాల్గొనటం శుభసూచకం అన్నారు.

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలను జయప్రదమొనరించుటలో యువజనులపాత్రను గురించి, యువజనోద్యమ కర్తవ్యాలను గురించి సుదీర్ఘోపన్యాసం గావించారు.

యువ కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ మొహియొద్దీన్ గారు కూడా వుపన్యసించారు.

ఉపన్యాసాల అనంతరం ఆటలు, వైజ్ఞానిక పోటీలలో పాల్గొన్నవారికి శాసనసభ్యులు శ్రీ గణపా రామస్వామిరెడ్డిగారు బహుమతులు ప్రదానమొనరించారు ఉపన్యాసాలకు ముందు గుంటూరు అరండల్ పేట యువజన సంఘ ఆర్కెస్ట్రా వారిచే సంగీతకాలక్షేపం జరుపబడింది. వారికితాలూకా యువజన సంఘం వారొక మెడల్‌ను బహూకరించారు.

గ్రంథాలయ చట్టం చాల లోపభూయిష్ఠంగాఉంది

తెనాలి సభలో రాష్ట్రగ్రంథాలయ సంఘ కార్యదర్శి తీవ్ర విమర్శ

తెనాలి, జన 18

"మొదటిసారిగా 1947లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో గ్రంథాలయ చట్టం నిర్మింపబడి, 1950 లో అమలులోకి వచ్చిన 8 సంవత్సరాల అనుభవాన్ని బట్టిచూస్తే చట్టం చాల లోపభూయిష్ఠంగా ఉంది; ప్రభుత్వోద్యోగులు గ్రంథాలయోద్యమాన్నే అర్థం చేసుకోలేదు. వోటుహక్కులేని జిల్లా విద్యాశాఖాధికారిని జిల్లాసంఘానికి కార్యదర్శిగాచేసి, వారికి సర్వాధికారాలు ఇవ్వటం పనికిరాదు. దీని వలన ఉచితంగా వచ్చిన గ్రంథాలు గ్రంథాలయంలో నమోదు కావటానికి అనుజ్ఞకోసం నెలలు గడుస్తున్నాయి. చివరకు పుస్తకాల వర్గీకరణ, పుస్తకాల ఎన్నిక విషయంలో కూడా అంతులేని జాప్యం జరుగుతున్నది. ఈనాడు ఎల్-ఎల్-ఎ సంఘాలకు గ్రంథాలయాన్ని అప్పచెప్పటానికి భయం వేస్తున్నది" అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి, గుంటూరుజిల్లా ఎల్-ఎల్-ఎ సంఘ సభ్యులునగు శ్రీ పాతూరి నాగభూషణం విమర్శించారు.

ఈసంఘాలుకూడా అధికారదాహానికి ఎర అవుతున్నాయనీ, ఉత్సాహం ఎంతమాత్రం లేనివారు సభ్యులవుతున్నారనీ ఆయన పేర్కొన్నారు. ప్రాంత గ్రంథాలయ సంఘం కేవలం సలహా సంఘంగా మారిందనీ, విద్యాశాఖనుంచి గ్రంథాలయశాఖను విడదీయాలనీ; ఎల్-ఎల్-ఎ కమిటీలు వసూలుచేసే ధనానికిబదిగా ప్రభుత్వం ధనమీయవలసి ఉంటుందనీ శ్రీ నాగభూషణం అభ్యర్థించారు.

తెనాలి పట్టణ జి. ఎల్. ఎల్. బాంచి గ్రంథాలయ వార్షికోత్సవము జనవరి 11న జరిగినప్పుడు జి ఎల్. ఎల్. ఎ. అథారిటీ అధ్యక్షులు శ్రీ కె. ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రంథాలయాధికారి శ్రీ ఎ. రాఘవయ్య నివేదిక సమర్పించారు. గుంటూరు స్టేట్ రిజినల్ లైబ్రరీ అధికారి శ్రీ వి. పి. నారాయణరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ లైబ్రరీ చట్టాన్నివివరించి, ఏవిధంగా గ్రంథాలయాలు పనిచేస్తున్నాయో తెలిపారు.

శ్రీ మిక్కిలినేని భగవంతరావు, శ్రీ తుమ్మలపల్లి సీతారామమూర్తి కూడా ప్రసంగించారు, త్వరలోనే జిల్లాకొక సంచార గ్రంథాలయం రాబోతున్నదని అధ్యక్షులు వెల్లడించారు.

ఉదయం ఈసందర్భంలో జరిగిన బాల సాహిత్యప్రదర్శనను శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి ప్రారంభించారు. రేపల్లె గ్రంథాలయాధికారి శ్రీ వెలగా వెంకటప్పయ్య, కవిరావులు దానిని నిర్వహించారు.

"హిందీభాషలోని లోపాలు సవరింపబడాలి"

"నేడు దేశంలో హిందీ భాషను గురించి ఒక దురభిప్రాయముంది. హిందీ రాష్ట్రభాష కాదలుచుకోవటము లేదు. కాని రాజ్యభాష కాదలుచుకుంది. మన రాజ్యాంగంలో ఉదాహరించబడిన భాషలన్నీ రాష్ట్రభాషలే. ఈ దృష్టితో మనం ఆలోచిస్తే, హిందీ వ్యతిరేక భావానికి ఆస్కారం లేదు" అని హిందీ ప్రేమీ మండలి ఆవరణలో జనవరి 9న 'హిందీ-రాజ్యభాష' అను విషయంమీద హిందీలో ఉపన్యసిస్తూ, భారతీయ రచయితల సమితి అధ్యక్షులు శ్రీ భండారు పదాశివరావు అన్నారు.

హిందీ ప్రేమీమండలి ప్రిన్సిపాల్ శ్రీ బోయపాటి నాగేశ్వరరావు స్వాగతమిచ్చారు. తెనాలి వి. యస్. ఆర్. కళాశాల హిందీ ఉపన్యాసకులు శ్రీ రాజారావు అధ్యక్షత వహించారు. శ్రీ కె- తారానాథ్ వక్తను పరిచయం చేశారు.

లిపివిషయమై ప్రసంగిస్తూ, శ్రీ సదాశివరావు నాగరిలిపి అసంపూర్ణంగా ఉన్నదనీ, హ్రస్వ ఎ, ఒ, మరియు జ, చ, ళ లిపి చిహ్నములు నాగరిలో కనపడవనీ లిపి సంస్కారమనీ, ఆవశ్యకము అన్నారు. దేశీయభాషలన్నిటికి కూడా ఒకేలిపి కావాలి అనే ఈ రోజులలోముద్రణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసంస్కరణ జరగాలనీ, ఉచ్చరించబడే భాష పూర్తిగా వ్రాయటానికి వీలుగా లిపి కావాలనీ ఆయన అన్నారు. భాష, శైలి విషయమై మాట్లాడుతూ నేటి ఖడీబోలీ అభివృద్ధిలో భారతీయ భాషా సంప్రదాయాలకంటె ఆంగ్లభాషా ప్రభావమే ఎక్కువ కనపడుతుందన్నారు. సంయుక్త వాక్య నిర్మాణం మొదలైన విషయాలలో భారతీయ భాషలకు నేటి హిందీకి సామ్యం లేదన్నారు. హిందీ వ్యాకరణంలోని "నే" ప్రత్యయము, లింగసమన్వ మొదలైనవి విపరీతంగా తయారయాయనీ, దేశం మొత్తానికి రాజ్యభాష కాదలుచుకున్